www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -168 గురువారం18 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది

## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి

**పబ్లిక్ గార్డెన్స్ లో జరిగిన ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి**

**తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర అపూర్వమన్న సీఎం**

**అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని వెల్లడి**

**రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్న సీఎం**



హైదరాబాద్ **సెప్టెంబర్ 17 ప్రజా వినికిడి:** పజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనది. సాయుధ పోరాటస్ఫూర్తితో నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టాం అని అన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావులేదు. స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్‌మోడల్‌గా ఉన్నాం. ఉన్నత చదువుల ద్వారా మన యువత సత్తా చాటాలి. భవిష్యత్తులో పాఠశాలల రూపురేఖలు మారబోతున్నాయి. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. త్వరలో రాష్ట్ర విద్యా విధానం తెస్తున్నాం అని అన్నారు. సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సత్తాచాటారు. డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు ఏర్పాటు చేస్తాం. రైతుల కోసం తెచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని అన్నారు. ఏ రాష్ట్రం చేయని విధంగా వారికి మేలు చేస్తున్నాం. **మిగతాది 2లో...**



# పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

## పాక్ అణుబెదరింపులకు లొంగేది లేదు

**ఆపరేషన్ సిందూర్‌తో మన సత్తా చాటాం**

**మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోడీ**

భోపాల్, **సెప్టెంబర్ 17 ప్రజా వినికిడి:** నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తుచేశారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నాం అని మోదీ అన్నారు. **మిగతాది 2లో...**



# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ...

**'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ)గా నామకరణం**

**పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ మల్లన్న**

**అధ్యక్షుడిగా మల్లన్న, ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం**

**ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం**

**2లో.**



# తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా..

**అదే పోరాట స్ఫూర్తితో కాంగ్రెస్ నియంతృత్వంపై పోరు**

**తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఎగరేసిన కెటిఆర్**

హైదరాబాద్, **సెప్టెంబర్ 17 ప్రజా వినికిడి:** తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం అన్నారు. **మిగతా 2లో...**





# భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది

## తెలంగాణ విమోచన దినోత్సవంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్



**దేశ చరిత్రలో ఆపరేషన్ పోలో అతి ప్రధాన ఘట్టం**

**నిజాం మెడలు వంచిన సర్దార్ పటేల్**

**ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు బుద్ధి చెప్పాం**

హైదరాబాద్, **సెప్టెంబర్ 17 ప్రజా వినికిడి:** నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారు. వారి ఆగడాలు తట్టుకోలేక ప్రజలు తిరగబడ్డారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థత వల్ల హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలిసింది. ఆపరేషన్ పోలో దేశ చరిత్రలో గొప్ప ఘట్టం. **మిగతాది 2లో...**

# ఇకపై కొత్త ఈవీఎం బ్యాలెట్ పేపర్లు..

**తొలిసారిగా బీహార్ ఎన్నికల్లో అమలు**



# విద్యావిధానంలో సమూల మార్పులు

**పేదరిక నిర్మూల జరిగేలా ఉండాలి**

**దేశానికి రోల్‌మోడల్‌గా తీర్చి దిద్దండి**

**అధికారులకు సిఎం రేవంత్ సూచన**



# ఆరోగ్యశ్రీని నిలిపి వేయడం తగదు

**గత తొమ్మిదిన్నరేళ్లలో చేయని సమ్మె ఇప్పుడే ఎందుకు**

**పేదలకు వైద్యం ఆపడం సరికాదు**

**ప్రైవేట్ ఆస్పత్రులకు మంత్రులు దామోదర,పొన్నం సూచన**



# భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

పటేల్ ముందు నిజాం తన ఓటమిని ఒప్పుకొన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ధర్మ మార్గంలోనే నడుస్తాం. జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. పటేల్ కలలుగన్న దేశాన్ని నిర్మించేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటు-న్నారు. ఆర్టికల్ 370ని తొలగించి జమ్మూకశ్మీర్‌ను అభివృద్ధి చేస్తున్నాం. మనలో ఎన్ని విభేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాట. దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలమంతా ఏకతాటిపైకి వస్తాం. ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదు. ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో మన సైనికులు సత్తా చాటారు. ఉగ్రవాది మసూద్ అజార్ కుటుంబ సభ్యులను హతమార్చాం. పహల్గాంలో మతం పేరు అడిగి మరీ చంపిన వారికి బుద్ధి చెప్పాం. ఆపరేషన్ సిందూర్‌లో భారత శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసింది. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చాం. ఆపరేషన్ సింధూర్ ముగియలేదు. ఇప్పుడు చిన్న పాజ్ మాత్రమే. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని రాజ్‌నాథ్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి రాజ్ నాథ్ సింగ్ నివాళులర్పించారు. పటేల్ కలలు కన్న దేశాన్ని నిర్మించేందుకు భారత్ ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, ఆర్టికల్ 370 తొలగించి జమ్ముకశ్మీర్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలియజేశారు. మనలో ఎన్ని భేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాటని, దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలంతా ఒక్కతాటికిపైకి వస్తామని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తో భారత్ శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసిందని ప్రశంసించారు. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చామని గర్వాన్ని వ్యక్తం చేశారు.




మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నామని తెలుసుకోవాలని, ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదని, ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు పల్లెలపై పడి దోచుకున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామాలపై పడి హత్యలు, అత్యాచారాలు చేశారన్నారు. కర్ణాటక, మహారాష్ట్రలో ముక్తి దివస్ చేసుకుంటే.. ఇక్కడెందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. పేర్లు మార్చి కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలు వేడుకలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. మజ్లిస్‌కు భయపడి చరిత్రను కనుమరుగు చేస్తున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ ఆదేశాలతో విమోచన దినోత్సవాన్ని కేంద్రం అధికారికంగా నిర్వహిస్తోందని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వారిని కేంద్రం గుర్తించి గౌరవిస్తుందని చెప్పారు. నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు ఎంతో మంది ప్రాణాలు అర్పించారన్నారు. ఆపరేషన్ పోలోతో సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్‌కు విముక్తి కల్పించారని వివరించారు. నిజాం నిరంకుశ పాలన తలచుకుంటే ప్రజల రక్తం మరుగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఉర్దూను ప్రజలపై రుద్దేందుకు నిజాం ప్రయత్నించారన్నారు. బలవంతపు మతమార్పిడులు చేశారని.. మతం మారని వారికి ఎక్కువ పన్నులు వేసి ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. ఓటు- బ్యాంకు రాజకీయాలతో రాష్ట్ర పాలకులు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం లేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటు-లో రాజ్‌నాథ్ సింగ్ ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు.

# సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది

(మొదటి పేజీ తరువాయి)

ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదు. సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించాం. సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి' వల్ల రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైంది. మా ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తెచ్చి సమర్థంగా అమలు చేస్తున్నాం. పేదల ఆత్మగౌరవాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాం. పేదలకు సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు. దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాం. 904 టీఎంసీల సాధనకుట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపిస్తాం. కృష్ణా జలాల హక్కుల కోసం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తాం. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసి ఫ్లోరైడ్ సమస్య పరిష్కరిస్తాం. ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా వెనకడుగు వేసేది లేదన్నారు. హైదరాబాద్ అంటేనే ఒక బ్రాండ్. ఈ నగరాన్ని గేట్‌వే ఆఫ్ వరల్డ్‌గా తీర్చిదిద్దుతాం. 2047 నాటికి మన రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలి. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకొస్తున్నాం. కాలుష్యం లేని నగరంగా మారుస్తున్నాం. మూసీ నది పక్కన జీవించే పేదలకు మంచి జీవన ప్రమాణాలు కల్పిస్తాం. ఈ
పరిధిలో ఉన్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పర్యాటకులను ఆకర్షించేలా మూసీ నదిని మారుస్తాం. ఈ ఏడాది డిసెంబర్ 9 లోగా అనేక అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం అని అన్నారు. త్వరలోనే మెట్రో విస్తరణ పనులు ప్రారంభిస్తాం. తెలంగాణ అంటేనే పోరాటాలు, త్యాగాలకు వేదిక. యువత పాలిట శాపంగా మారిన డ్రగ్స్ సమస్యను అరికడతాం. మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనకు ప్రజలు సహకరించాలి. వీటిని అరికట్టడంలో మన పోలీసులు సత్తా చాటారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నాం. డిసెంబర్ 9న రాష్ట్ర ప్రజలకు దీన్ని అందిస్తాం. దేశానికి గొప్ప నగరం నిర్మించాలనే ఉద్దేశంతో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ తెస్తున్నాం. దీంతో రాష్ట్ర ఆదాయం బాగా పెరుగుతుంది. రీజినల్ రింగ్ రోడ్డు కూడా అభివృద్ధి సూచిక కానుంది. 12 రేడియల్ రోడ్లు వేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిది 1948, సెప్టెంబర్ 17... ఈ పోరాటంలో ప్రజలు విజయం సాధించి, స్వేచ్ఛాపతాకను ఎగుర వేసిన రోజు.. ఈ గడ్డపై రాచరికానికి గోరీ కట్టి... ప్రజా పాలనకు హారతి పట్టిన రోజు సెప్టెంబర్ 17.. అందుకే ఇది ప్రజా పాలన దినోత్సవం.. రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వేచ్ఛ మన జీవన విధానం.. ఆ స్వేచ్ఛా సాధనకు ప్రాణ త్యాగాలకు సైతం వెనుకాడని జాతి మనది.. అణచివేత, పెత్తందారీతనం, నియంతృత్వం, బానిసత్వం సంకెళ్లను బద్ధలు కొట్టి స్వేచ్ఛకు ఊపిరి పోయడానికి ఊపిరి వదిలిన వందలాది మంది అమరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను.. సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి.. అదే విధంగా డిసెంబర్ 7, 2023 స్వరాష్ట్ర ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరోమైలు రాయి.. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో మొదలైన స్వరాష్ట్ర ప్రస్థానం తిరిగి మళ్లీ నియంతృత్వ నిర్భందంలోకి జారి పోయిన తీరు గడచిన పదేళ్లలో మనం చూశాం.. నాటి సాయుధ పోరాట స్ఫూర్తితో నిన్నటి నియంతృత్వ పాలనను ఓడించి, ప్రజా పాలనను తెచ్చుకున్నాం అని అన్నారు. 77 ఏళ్ల తెలంగాణ ప్రస్థానాన్ని, పోరాట చరిత్రను, ఇక్కడ ఉద్భవించిన ఉద్యమాల సరళిని సంపూర్ణంగా ఆకళింపు చేసుకుని, ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని మేం ఈ రోజు పరిపాలన చేస్తున్నాం.. అహంకారపు ఆలోచనలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావు లేదు.. కష్టమైనా, నష్టమైనా ప్రజలతో పంచుకుంటున్నాం. ప్రజల ఆకాంక్షలు, వారి ఆలోచననే ప్రమాణికంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం.. తీసుకున్న నిర్ణయాలలో మంచి చెడులను విశ్లేషించే అవకాశం ఇస్తున్నాం.. తప్పులుంటే దిద్దుకుంటు-న్నాం. మంచి చేయడమే బాధ్యతగా భావిస్తున్నాం అని సిఎం రేవంత్ వివరించారు. అలాగే అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ- పడాలన్న తపనతో పని చేస్తున్నాం.. ప్రతి పేదవాడి మొఖంలో ఆనందమే లక్ష్యంగా సంక్షేమ చరిత్రను తిరగ రాస్తున్నాం.. ఏడు దశాబ్ధాలుగా తెలంగాణ ఆశిస్తోన్న స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే మా ప్రభుత్వ ప్రథామిక ఎజెండా.. అభివృద్ధిలోనే కాదు... స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం విషయంలో కూడా తెలంగాణ దేశానికి రోల్ మోడల్ గా ఉంటు-ంది.. విద్యనే మన విజయానికి వజ్రాయుధం అని మేం నమ్ముతున్నాం.. గొప్ప విజన్ తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల ఆలోచన చేశాం.. భవిష్యత్ లో తెలంగాణ విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ఈ స్కూళ్లు కేంద్రాలుగా మారబోతున్నాయి.. విద్యపై మేం చేస్తున్న వ్యయం ఖర్చు కాదు.. భవిష్యత్ తెలంగాణకు పెట్టుబడిగా మేం భావిస్తున్నామని అన్నారు. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇన్నోవేషన్ కు పెద్దపీట వేస్తున్నాం.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-, తెలంగాణ రైజింగ్ 2047 రాష్ట్రాన్ని సగర్వంగా నిలబెట్టే ప్రయత్నం
చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అంతకుముందు అమరుల స్థూపం వద్ద నివాళి అర్పించారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

# తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా..

(మొదటి పేజీ తరువాయి)

మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కొందరు విమోచనం అని, మరికొంత మంది విలీనం అని, ఇంకొంత మంది విద్రోహమని రకరకాలుగా అనవచ్చు గాక, కానీ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు లక్షలాది మంది పాల్గొని వేలాది మంది అసువులు భాసారు. ఆనాటి రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మనకు స్వేచ్ఛా వాయువులు వచ్చాయంటే ఆనాటి అమరవీరుల త్యాగాలు మనందరికి ఆదర్శం. వారందరికి బీఆర్ఎస్ తరపున, కేసీఆర్, ప్రతి గులాబీ సైనికుడి తరపున వారి అమరత్వానికి శిరసు వంచి వినమ్రంగా నివాళులర్పిస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. సాయుధ పోరాటం నుంచి మొదలుపెడితే తొలి దశ తెలంగాణ ఉద్యమమైనా, ఆ తర్వాత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన మలిదశ పోరాటమైనా, ఇవాళ్టికి కూడా ఈ నియంతృత్వ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటమైనా.. వీటన్నింటికి బీజం పడ్డది తెలంగాణ



సాయుధ పోరాటంతోనే. ఒక షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, ఆరుట్ల కమలమ్మ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, రావి నారాయణరెడ్డి లాంటి ఎంతో మంది పెద్దలు ఆనాడు పోరాట స్ఫూర్తితో బండెనక బండికట్టి అని అద్భుతమైన కవితలు రాశారు. ఆ పెద్దల స్ఫూర్తితో, మరి భవిష్యత్‌లో కూడా ప్రజాస్వామిక ఉద్యమాలు నిర్మిస్తూ తెలంగాణలో తిరిగి సంక్షేమ రాజ్యం రావాలని, రైతు రాజ్యం రావాలని, తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామ్య వాతావరణం రావాలని ఆశయంతో కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా మా విద్యార్థి తమ్ముళ్లు, చెల్లెళ్లు పోరాడుతున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్-1 పోస్టుల భర్తీలో విఫలమైంది. ఈ క్రమంలో దిక్కుతోచక రౌండ్ టేబుల్ సమావేశం పెట్టు-కుంటే నియంతృత్వ పోకడలతో విద్యార్థులతో అరెస్టు చేస్తున్న దుర్మార్గమైన వ్యవస్థ మన కళ్ల ముందున్నది. రైతులు ఇవాళ అల్లాడిపోతుంటే వారిని పట్టించుకోకుండా ఒలింపిక్స్ గురించి మాట్లాడుకుంటున్న ఒక నీతిమాలిన ప్రభుత్వం మన రాష్ట్రంలో ఉన్నది. ఇలాంటి నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం. కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఒకరు విమోచనం, ఒకరు విలీనం, ఒకరు విద్రోహం అనొచ్చు.. కానీ రాచరిక వ్యవస్థలో నుంచి ప్రజాస్వామిక వ్యవస్థలోకి సమైక్యమైన రోజు కాబట్టి జాతీయ సమైక్యతా దినోత్సవంగా పాటిస్తున్నాం. గతంలో ప్రభుత్వంలో కూడా ఈ విధంగానే పిలిచాం. ఆ రోజు జెండా ఎగురవేశాం.. ఇవాళ కూడా జెండా ఎగురవేశాం. ఆనాటి పోరాట యోధుల త్యాగాల సాక్షిగా తెలంగాణ బిడ్డలు మరోసారి పోరాటం చేయవలసిన అవసరం ఉన్నది అని కేటీఆర్ గుర్తు చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు కెఇఆర్ సురేశ్ రెడ్డి, మధుసూధనాయారి, గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్ తదితర పలువురు నేతలు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ...

## 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ)గా నామకరణం

**సెప్టెంబర్ 17 ప్రజా వినికిడి:**
తెలంగాణ రాజకీయ యవనికపై మరో కొత్త పార్టీ ఆవిర్భవించింది. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ సొంతంగా రాజకీయ పార్టీని స్థాపించారు. 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ) పేరుతో తమ పార్టీని ప్రజల ముందుకు తీసుకొచ్చినట్టు ఆయన అధికారికంగా ప్రకటించారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఉన్న తాజ్ కృష్ణా హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ ప్రకటన చేశారు.ఈ సందర్భంగా పార్టీ జెండాను కూడా తీన్మార్ మల్లన్న ఆవిష్కరించారు. ఎరుపు, ఆకుపచ్చ రంగుల కలయికతో ఈ జెండాను రూపొందించారు. పార్టీ స్థాపనతో పాటు, కీలకమైన రాష్ట్ర కార్యవర్గాన్ని కూడా ఆయన ప్రకటించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా తీన్మార్ మల్లన్న బాధ్యతలు చేపట్టనున్నారు. పార్టీ కార్యకలాపాలను ముందుకు నడిపించేందుకు వర్కింగ్ ప్రెసిడెంట్లుగా మాదం రజినీ కుమార్ యాదవ్, సూదగాని హరిశంకర్ గౌడ్‌లను నియమించారు. అలాగే, పార్టీ ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం కల్పించారు. వట్టే జానయ్య యాదవ్, సంగెం సూర్యారావు, పల్లెబోయిన అశోక్ యాదవ్, జ్యోతి పండల్‌లను ప్రధాన కార్యదర్శులుగా నియమిస్తున్నట్టు మల్లన్న వెల్లడించారు. త్వరలోనే పార్టీలో యువతకు పెద్దపీట వేస్తామని తెలిపారు. మిగిలిన విభాగాలకు సంబంధించిన కార్యవర్గాలను కూడా త్వరలోనే ప్రకటిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

(మొదటి పేజీ తరువాయి)

దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారని కొనియాడారు. అణు ముప్పులకు నవ భారతం భయపడదని మోదీ అన్నారు. ఇది నవభారతం. ఎవరికీ భయపడదు. శత్రువుల భూభాగంలోకి వెళ్లి వారిని మన బలగాలు మట్టుపెట్టాయి. అణుబెదిరింపులకు తలొగ్గదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ అణు బెదిరింపులపై మరోసారి స్ట్రాంగ్
వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ తో భారత్ గట్టి బదులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు కథనాలు వచ్చాయి. తాజాగా ఈ విషయాన్ని జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ అంగీకరించిన సంగతి తెలిసిందే. భారత్ ఆర్మీ తమ రహస్య స్థావరాల్లోకి ప్రవేశించి ఎలా దాడులు చేసిందనే విషయాలను వెల్లడించాడు. పాకిస్థాన్ బుద్ధిని వారు బయటపెట్టారంటూ దీనిని ఉద్దేశించి మోదీ వ్యాఖ్యలు చేశారు. పుట్టిన రోజున మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తోన్న ప్రధాని మోదీ.. స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్, రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను ప్రారంభించారు. మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ పథకాలను తీసుకొచ్చారు.

# ఆరోగ్యశ్రీని నిలిపి వేయడం తగదు

హైదరాబాద **సెప్టెంబర్ 17 ప్రజా వినికిడి:** రాష్ట్రంలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను యథాతథంగా కొనసాగించాలని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్‌ను తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కోరారు. గత తొమ్మిదిన్నరేళ్లలో చేయని సమ్మె ఇప్పుడు ఎందుకు చేయాల్సి వస్తోందని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో నెలకు రూ.50కోట్లు కూడా రిలీజ్ అవ్వలేదు. మేం రూ.100 కోట్లు- ఇచ్చేందుకు అంగీకారం తెలిపాం. ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో లేకపోవడంతో మేం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు- చేసుకుంటున్నాం. ప్రజలకు ఆరోగ్య సేవలో ఎలాంటి అంతరాయం కలగదని దామోదర రాజనర్సింహ తెలిపారు. ఆరోగ్య శ్రీ సేవలు పునరుద్ధరించాలని ప్రైవేటు- హాస్పిటల్ యాజమాన్యాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య శ్రీ నిలిపి వేయడం వల్ల పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ఆరోగ్య శ్రీ ఉచిత పరిమితి రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచడంతో పాటు- ప్రైవేటు- ఆసుపత్రులకు రూ.1,779 కోట్లు- చెల్లించినట్లు- తెలిపారు. 2014-23 నవంబర్ వరకు సగటు-న నెలకు రూ.57 కోట్ల చెల్లించగా 2023 డిసెంబర్ నుంచి 2024 డిసెంబర్ వరకు సగటు-న రూ.75 కోట్లు- చెల్లించినట్లు- చెప్పారు. మంత్రి దామోదర రాజనర్సింహ ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలతో ఎప్పటికప్పుడు సంప్రదింపు లు జరుపుతున్నారని, ఇప్పటికే రూ.100 కోట్లు- విడుదల చేసినట్లు- చెప్పారు. పెండింగ్ డబ్బులు విడతల వారిగా చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినందున.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలని ప్రైవేటు- హాస్పిటల్ యాజమాన్యా లను కోరారు.

# ఇకపై కొత్త ఈవీఎం బ్యాలెట్ పేపర్లు.. తొలిసారిగా బీహార్ ఎన్నికల్లో అమలు

**సెప్టెంబర్ 17 ప్రజా వినికిడి:**
దేశంలో ఎన్నికల ప్రక్రియను మరింత సులభతరం చేసే దిశగా కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) మరో కీలక సంస్కరణకు శ్రీకారం చుట్టింది. ఓటర్లకు మరింత స్పష్టమైన, సౌకర్యవంతమైన ఓటింగ్ అనుభవాన్ని అందించే లక్ష్యంతో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఈవీఎం) బ్యాలెట్ పేపర్ల డిజైన్, ముద్రణలో పలు మార్పులు చేస్తూ కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ నూతన విధానాన్ని తొలిసారిగా బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అమలు చేయనున్నట్లు స్పష్టం చేసింది.ఈ కొత్త నిబంధనల ప్రకారం, ఇక మీదట ఈవీఎంపై ఉండే బ్యాలెట్ పేపర్‌పై అభ్యర్థుల ఫోటోలు రంగుల్లో, మరింత పెద్దవిగా కనిపించనున్నాయి. ఫోటో కోసం కేటాయించిన స్థలంలో మూడు వంతుల భాగాన్ని ఆక్రమించేలా వీటిని ముద్రిస్తారు. దీనివల్ల ఓటర్లు తమకు నచ్చిన అభ్యర్థిని సులభంగా గుర్తించేందుకు వీలవుతుంది. అభ్యర్థుల పేర్లను కూడా పెద్ద అక్షరాలతో, ఒకే రకమైన ఫాంట్‌లో ముద్రించడం ద్వారా చదవడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోనున్నారు. ముఖ్యంగా వృద్ధులు, దృష్టి సంబంధిత సమస్యలు ఉన్నవారికి ఈ మార్పులు ఎంతగానో ఉపయోగపడతాయని భావిస్తున్నారు.బ్యాలెట్ పేపర్ల నాణ్యత విషయంలో కూడా ఈసీ ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. ఈ పేపర్ల కోసం 70 జీఎస్ఎం నాణ్యత కలిగిన కాగితాన్ని ఉపయోగించనున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ప్రత్యేకంగా పింక్ రంగు పేపర్‌ను వాడాలని ఈసీ నిర్దేశించింది. దీనికి నిర్దిష్టమైన ఆర్‌జీబీ విలువలను కూడా కేటాయించింది. అంతేకాకుండా, అభ్యర్థుల సీరియల్ నంబర్లను అంతర్జాతీయ అంకెల రూపంలోనే (1, 2, 3...) ముద్రిస్తారు. ఈ మార్పులన్నీ ఓటింగ్ ప్రక్రియలో స్థిరత్వాన్ని తీసుకురావడంతో పాటు ఓటర్లలో ఎలాంటి గందరగోళానికి తావులేకుండా చేస్తాయని అధికారులు తెలిపారు.
**సంస్కరణల్లో భాగంగానే ఈ మార్పులు**ఓటర్ల సౌలభ్యాన్ని పెంచేందుకు, ఎన్నికల ప్రక్రియను మరింత సరళతరం చేసేందుకు గత ఆరు నెలల్లో తాము చేపట్టిన 28 సంస్కరణల్లో ఇదొక భాగమని ఎన్నికల సంఘం ఓ ప్రకటనలో పేర్కొంది. "ఈ అప్‌గ్రేడెడ్ ఈవీఎం బ్యాలెట్ పేపర్లను బీహార్‌తో ప్రారంభించి, రాబోయే అన్ని ఎన్నికల్లో ఉపయోగిస్తాం" అని ఈసీ వెల్లడించింది.

# విద్యావిధానంలో సమూల మార్పులు

హైదరాబాద్ **సెప్టెంబర్ 17 ప్రజా వినికిడి:** విద్యావిధానంలో సమూల మార్పులు, ప్రక్షాలళనకు నిర్ణయం తీసుకున్నామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యా విధానంలో మార్పులతో పాటు పేదరిక నిర్మూలన జరగాలని అన్నారు. అంతేగాకుండా తెలంగాణ విద్యావిధానం దేశానికి రోల్ మోడల్ కావాలని అన్నారు.
తెలంగాణ నూతన విద్యా విధానంపై సిఎం సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గం అని అంతర్జాతీయ స్థాయికి మన విద్యా విధానం సరితూగట్లేదని తెలియజేశారు. ఏటా లక్షా 10 వేల మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు వస్తున్నారని, ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లతో 15 శాతం మందికే ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. విద్యాశాఖ కు రూ. 21 వేల కోట్లు- కేటాయిస్తే.. 98 శాతం జీతాలకే పోతోందని, విద్యా విధానంలో మార్పులు తీసుకురావడమే తన ధ్యేయం అని పేర్కొన్నారు. 73 లక్షల మంది యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే తన లక్ష్యం అని దేశ విద్యా విధానాన్ని మార్చేలా తెలంగాణ విద్యా విధానం ఉండాలని అధికారులకు సూచించారు. పాఠశాల విద్యలో లోపాలున్నాయని, విద్యా అంశంలో రాజకీయ ఇబ్బందులు ఎదుర్కోవడానికి సిద్ధం అని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. సమీక్షలో కె. కేశవరావు, ఆకునూరి మురళి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
గురువారం18 సెప్టెంబర్ 2025

# విశ్వకర్మ జయంతి ఆత్మవిశ్వాసాన్ని,కృషి ప్రేరణను అందించే ప్రత్యేక దినం..

## రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి..

**ప్రజావినికిడి, (శంషాబాద్):సెప్టెంబర్ 17,** విశ్వకర్మ జయంతి ఆత్మవిశ్వాసాన్ని,కృషి ప్రేరణను అందించే ప్రత్యేక దినంగా నిలవాలి రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్దేవ్ పల్లి డివిజన్ శాంతినగర్ కాటేదాన్ లో రంగారెడ్డి జిల్లా విశ్వ బ్రాహ్మణ (విశ్వ కర్మ) సంఘ ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవము శ్రీ.విరాట్ విశ్వకర్మ దేవాలయం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవములో ప్రత్యేక పూజలు చేయటం జరిగినది.

శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కార్తీక్ రెడ్డికి సంఘ సభ్యులు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ విశ్వకర్మ జయంతి ప్రతి వ్యక్తికి ఆత్మవిశ్వాసాన్ని, కృషి ప్రేరణను అందించే ప్రత్యేక దినంగా నిలవాలి.ప్రతి వ్యక్తి తన సామర్థ్యాన్ని విస్తరించి,కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని



అభివృద్ధిని సాధించాలని ఉద్ఘాటించారు. విశ్వకర్మ జయంతి భారతీయ సంస్కృతిలో అత్యంత పవిత్రమైన పండుగగా గుర్తించబడింది. శిల్పకారులు, యంత్రకారులు, మెకానికల్ ఇంజనీర్లు మరియు వృత్తిపరులు ఈ దినాన్ని తమ ఉపకరణాలు పవిత్రీకరించి,మంచి పనితీరుకు సంకల్పం తీసుకునే రోజుగా జరుపుకుంటారు.ఈ కార్యక్రమం ద్వారా యువతలో సామాజిక బాధ్యత పెంపొందించడం, సంప్రదాయ పూజా విధానాలను కొనసాగించడం సాంకేతికత అభివృద్ధిలో ప్రేరణ కల్పించడం ప్రధాన ఉద్దేశ్యంగా నిలిచింది అని అన్నారు.ఈ



కార్యక్రమంలోమైలార్ దేవ్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీఅధ్యక్షులు ఎస్. వెంకటేష్, మాజీ కౌన్సిలర్ దేవాలయ వ్యవస్థాపకులు శ్రీ పులిగిళ్ళ శ్రీనివాస చారి,కాసోజి మాధవాచారి,రమేష్ చారి,రవీంద్ర చారి, రాముయాదవ్, రాఘవేందర్ యాదవ్, మైసి రెడ్డి,జి.రాజు, మధు చారి, మహేందర్ ముదిరాజ్, సునీల్, భాస్కర్,నేత అశోక్ కుమార్,సరిత, అరుణ రెడ్డి,రవీందర్ యాదవ్,రాజశేఖర్ రెడ్డి,మల్లేష్ నేత, శంకర్ నాయక్,రిషి నాయకులు కార్యకర్తలు కుల సంఘ పెద్దలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం..






**ప్రజావినికిడి,(గండిపేట్):సెప్టెంబర్ 17,**తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ప్రత్యేక అధికారి పి.శ్రీధర్ జాతీయ పథకాన్ని ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్యేశించి కమీషనర్ బి.శరత్ చంద్ర మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ పోరాటం గురించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి డి.చంద్రశేఖర్ రెడ్డి, డివై.ఈఈ జి. యాదయ్య,ఆర్.ఓ శివకుమార్,జె ఏ ఓ ఎమ్.స్వాతి,వివిధ పార్టీల నాయకులు,వివిధ కాలనీ ల అసోసియేషన్ ప్రెసిడెంట్లు,వివిధ సెక్షన్ల అధికారులు, సూపర్ వైజర్ అధికారులు,సెక్షన్ అసిస్టెంట్లు,వార్డు అధికారులు,బీసీ లు, డిఈఓ లు,డబ్ల్యూ ఐ.లు,ఆర్.పి లు, శానిటరి జవాన్లు పాల్గొన్నారు.

# నార్సింగి చౌరస్థలో జాతీయ జెండా ఆవిష్కరణ



**ప్రజావినికిడి, (గండిపేట్):సెప్టెంబర్ 17,**తెలంగాణ విమోచన దినం సందర్భంగా నార్సింగి చౌరస్తాలో జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా రాష్ట్ర నాయకులు అంజన్ కుమార్ పాల్గొన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని నార్సింగి చౌరస్తాలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్బంగా జాతీయ జెండాను నార్సింగి మున్సిపాలిటీ బిజెపి డివిజన్ అధ్యక్షులు మెండె నాగేష్ ఎగరవేశారు. అనంతరం భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్బంగా పరిశుద్ధ కార్మికులకు స్వీట్లు పండ్లు పంచడం జరిగింది. కార్యక్రమంలో దుద్దాల లక్ష్మినారాయణ, సిహెచ్ బిక్షపతి,ఎన్ బుచ్చిరెడ్డి,జి. శివరాజ్,కె ప్రభాకర్, డి నాగేష్,మద్దురి అనిల్ కుమార్,బ్రాహ్మచారి, కాట్రగడ్డ విజయ్ కుమార్,విజయ లక్ష్మి, అరవింద్,బి.గణేష్, పత్తి జైదీప్,బి కిరణ్ కుమార్,ఎన్ రాజేందర్,చెన్నయ్య, మాస్కురి వెంకటేష్, కృష్ణ,డి.శివరాజ్, నరేష్ ,ఎమ్.రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# రాజేంద్రనగర్ లో ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ మహోత్సవం..





**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): సెప్టెంబర్ 17,** రాజేంద్రనగర్ మండలం కాటేదాన్, శాంతినగర్ లోని శ్రీ విరాట్ విశ్వకర్మ దేవాలయంలో జరిగిన విరాట్ విశ్వకర్మ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.శ్రీ విరాట్ విశ్వకర్మ దేవాలయంలో జరిగిన విరాట్ విశ్వకర్మ మహోత్సవంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, విశ్వకర్మ మహోత్సవాలు సమాజంలో కళలు, చేతివృత్తుల ప్రాముఖ్యతను చాటి చెబుతాయని అన్నారు.సమాజ నిర్మాణంలో విశ్వకర్మ కులస్తుల పాత్ర ఎంతో గొప్పదని,వారి కృషి, నైపుణ్యం లేనిదే అభివృద్ధి అసాధ్యమని ప్రకాష్ గౌడ్ కొనియాడారు.ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసిన కంటెస్ట్ కార్పొరేటర్ యశ్వంత్

**ప్రజావినికిడి,(అంబర్ పేట్):** తెలంగాణ విమోచన దినం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ కు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విచ్చేశారు.ఈ సందర్భంగా వారిని అంబర్ పేట్ డివిజన్ బీజేపీ కంటెస్ట్ కార్పొరేటర్ యశ్వంత్ కలిసి శాలువాత్ సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నాటక, మహారాష్ట్రలో అధికారికంగా విమోచన దినాన్ని జరుపుకుంటే కాంగ్రెస్ ప్రజా పాలన పేరుతో జరుపుకోవడం సిగ్గు చేటన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహిస్తామని ధీమా వ్యక్తం చేశారు.




# మాజీ పార్లమెంటు సభ్యులు మధు యాష్కి గౌడ్ త్వరగా కోలుకోవాలి

**గండి మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అబ్దుల్లాపూర్ మెట్టు మండలం మాజీ జడ్పిటిసి బింగి దేవదాసు గౌడ్**

ప్రజావినికిడి,(అబ్దుల్లాపూర్మెట్): అబ్దుల్లాపూర్మెట్‌లో మాజీ పార్లమెంటు సభ్యులు తెలంగాణ ప్రచార కమిటీ రథసారథి మధు యాష్ కి గౌడ్ త్వరగా కోలుకోవాలని గండి మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల మాజీ జడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్ అనంతరం ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం ఎల్బీనగర్ నియోజకవర్గం సమస్యల గురించి సెక్రటేరియట్ లో మంత్రులతో మాట్లాడుతుండగా ఉన్నట్టుండి అస్వస్థతకు గురై కింద పడిపోవడం జరిగిందన్నారు. తెలంగాణ కోసం పోరాడిన వ్యక్తి బడుగు బలహీన




వర్గాల ఆశాజ్యోతి మధు యాష్ కి గౌడ్ అని అన్నారు నిండు నూరేళ్లు ఆయు ఆరోగ్యాలతో త్వరగా కోలుకోవాలని మెట్టు మైసగండి అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో



అబ్దుల్లాపూర్ మెట్టు మండల మాజీ జడ్పిటిసి బింగి దేవదాసు గౌడ్,మాజీ ఎంపీటీసీ టు తాటిపల్లి సౌమ్య రమేష్ గౌడ్, సుదర్శన్ గౌడ్,రాము యాదవ్,నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ శ్రీమద్ విరాట్ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో

# ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు

**ప్రజావినికిడి,(నాగోల్): ప్రతినిధి,సెప్టెంబర్,17,** నాగోల్ డివిజన్ పరిధి అయ్యప్ప కాలనీలోని శ్రీ శ్రీ శ్రీ శ్రీమద్ విరాట్ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నాడు విశ్వకర్మ జయంతి సందర్భంగా శ్రీ విరాట్ విశ్వకర్మ మహా యజ్ఞం, శ్రీ గోవిందమాంబ సమేత వీర బ్రాహ్మంద్ర స్వామి వారి కల్యాణోత్సవం ఎంతో ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా గణపతి హెూమము, యజ్ఞము,నవగ్రహ పూజ,మహా నివేదన, మహా హారతి అన్నదాన కార్యక్రమం, కాలనీ పురవీధుల్లో ఊరేగింపు,అనేక విశేషమైన పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాలకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం,మీర్పేట్ కార్పొరేటర్ బిక్షపతి చారి,రాష్ట్ర విశ్వకర్మ సంఘం చైర్మన్ లాల్కోట వెంకటాచారి, దిల్సుక్నగర్ మాజీ అధ్యక్షులు వేణుగోపాలాచారి, ప్రభాకర్ చారి,తదితర



ప్రముఖులు పాల్గొని విరాట్ విశ్వకర్మను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి ఇక్కడ విశ్వకర్మ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని అన్నారు.అయితే ఈ సంవత్సరం నుంచి మాత్రం శ్రీ గోవిందమాంబ సమేత వీర బ్రాహ్మంద్ర స్వామి వారి కల్యాణోత్సవం చేస్తున్నామని అన్నారు. విరాట్ విశ్వకర్మ అంటే కేవలం విశ్వబ్రాహ్మణ కులానికి



చెందిన వాడు కాదని ఆయన సృష్టి మొదల నుండి అందరికీ దేవుడని తెలిపారు. విశ్వకర్మ ఆశీస్సులు ఇలానే మాపై ఉంటే ప్రతి సంవత్సరం ఇంతే ఘనంగా విశ్వకర్మ జయంతిని నిర్వహిస్తామని అన్నారు.తమకు అన్ని విధాలుగా సహకరించిన దాతలకు సంఘం సభ్యులకు, కాలనీ వాసులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# విలీనం రోజున అమరవీరుల స్తూపం అభినందనీయం..

**స్తూపం శంకుస్థాపన సభలో ప్రొఫెసర్ కోదండరాం..**

**శవాల మీద పునాదులు కట్టారు: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**అమరుల ఆశయాలపై భోగభాగ్యాలు అనుభవించారు**

**అంగరంగ వైభవంగా తెలంగాణ అమరవీరుల స్తూపానికి శంకుస్థాపన**

**షాద్ నగర్ జేఏసీ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపానికి శ్రీకారం**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**నిజాం రాజును తరిమేసి తెలంగాణను భారతదేశంలో విలీనం చేసిన రోజు..అలాంటి పవిత్రమైన రోజున తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని షాద్ నగర్ లో ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలంగాణ ఉద్యమకర్త ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి అమరవీరుల స్తూపానికి శంకుస్థాపన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రజలు నిరంతర పోరాట యోధులని అన్నారు.దేశానికి స్వాతంత్రం వచ్చిన నిజాం రాజు తెలంగాణను వీడిపోకపోవడంతో అతనితో యుద్ధం చేయాల్సి వచ్చిందని గుర్తు చేశారు. ఆ తర్వాత రెండు దశల్లో ప్రత్యేక తెలంగాణ కోసం పోరాటం చేసి



రెండవ దశలో సాధించుకున్నామని అన్నారు. ఈ రెండు దశల్లో కూడా ఎందరో వీరులు తెలంగాణ కోసం ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేశారు. అలాంటి పవిత్రమైన రోజున ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల కోసం స్థూపం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమానికి నడుము కట్టిన వీర్లపల్లి శంకర్ ను,ఉద్యమ సంఘాల జేఏసీ నాయకులను ఆయన అభినందించారు. తెలంగాణ విలీనం కులమతాలకు అతీతంగా జరిగిందని, అన్ని మతాలు కులాల వారు తెలంగాణ కోసం పోరాటం చేశారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ ఆకాంక్షల కోసం జరిగిన ఈ పోరాటాన్ని మతం కోణంలో చూడవద్దని ఆయన స్పష్టం చేశారు.

**అమరవీరుల సమాధులపై అధికారపు పునాదులు..**

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

అమరవీరుల సమాధులపై అధికారపు పునాదులు కట్టిన గత ప్రభుత్వం కనీసం వారికి ఒక స్తూపాన్ని కూడా ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ధ్వజమెత్తారు.ఆనాడు ఉద్యమకారులు నడుము కట్టకపోతే తెలంగాణ వచ్చేదే కాదని ఆయన అన్నారు. నియోజకవర్గాలలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్న తొలి నియోజకవర్గ షాద్ నగర్ అయినందుకు తాను గర్వపడుతున్నానని అన్నారు.ఇకనైనా నాయకులకు జ్ఞానోదయం కలగాలని అన్నారు.

అమరవీరుల ఆశయాలపై వారి సమాధులపై భోగభాగ్యాలు గత పాలకులు అనుభవించారని మేము కట్టబోయే స్తూపం వారికి రాజకీయ జ్ఞానోదయం కలిగించాలని ఎమ్మెల్యే అన్నారు.

జనవరి 26 నాటికి ఈ స్థూపాన్ని పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, రఘునాయక్,చెంది తిరుపతిరెడ్డి,మహమ్మద్ ఇబ్రహీం,జేఏసీ చైర్మన్ ఏం జనార్ధన్,టి జి శ్రీనివాస్,వైస్ చైర్మన్ టీ కరుణాకర్, తాలూకా కన్వీనర్ నక్క బాల్ రాజ్ యాదవ్ నిర్వహణ కమిటీ సభ్యులు గొర్ల రాము,శ్రీహరి, రామారావు,రఘు,రవి,అర్జున్ కుమార్,కృష్ణయ్య, నర్సింలు,హెల్త్ శ్రీనివాస్,చిన్నంతుల అనంతం,బాదేపల్లి సిద్దార్థ,సుధాకర్ రెడ్డి,లక్ష్మయ్య, రవీంద్రనాథ్,ఎంఈఓ మనోహర్, మందారం నరసింహులు గౌడ్, డెంటిస్ట్ నరేందర్ కృష్ణ,శ్రీశైలం, రామచంద్రయ్య,గంట్లవెల్లి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

## : హరి భూషణ్ పటేల్



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**భారత ప్రధాని నరేంద్ర మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా బుధవారం రోజు షాద్నగర్ ఏబీ కాంప్లెక్స్‌లో షాద్ నగర్ పట్టణ మరియు ఫరూక్‌నగర్ మండలం సంయుక్తంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయడం విశేషం. ఈ సందర్భంగా షాద్ నగర్ పట్టణ బీజేపీ అధ్యక్షుడు కోరమోని హరి భూషణ్ పటేల్ మాట్లాడుతూ, “రక్తదానం అనేది ప్రాణదానం. బుధవారం రోజు మోదీ పుట్టినరోజున రక్తదానం చేయడం నా పూర్వజన్మ సుకృతం. ఆయన దేశం కోసం చూపిస్తున్న అంకితభావానికి, త్యాగస్ఫూర్తికి ప్రతిఫలంగా మేము చేస్తున్న ఈ సేవ చిన్నదే. యువత మోదీ పట్ల ఉన్న అభిమానంతో రక్తదానం చేయడం ఎంతో ప్రత్యేకం. ఆయన కోసం రక్తమే కాదు ప్రాణాలు ఇచ్చినా తక్కువే” అని పేర్కొన్నారు. ఫారుక్ నగర్ మండల అధ్యక్షుడు పిట్టల సురేష్,

మోదీ గారి సేవాస్ఫూర్తి కోసం మాట్లాడుతూ %–% “నరేంద్ర మోదీ మరో చత్రపతి శివాజీ, మరో సుభాష్ చంద్రబోస్. ఆయన ఈ దేశంలో పుట్టడం భారతావనికి వరప్రసాదం. ఆయన ఉండగా ఈ దేశానికి ఎలాంటి ముప్పు లేదు. మకుటం లేని కర్మయోగి, ప్రత్యర్థుల గుండెల్లో వణుకు పుట్టించే యోధుడు. తల్లి అంత్యక్రియలు పూర్తయిన వెంటనే అధికారిక కార్యక్రమానికి హాజరైన ఆయన క్రమశిక్షణ, ఒక్క రోజు సెలవు తీసుకోకుండా నిరంతరం ప్రజాసేవలో ఉండటం ఆయన మహోన్నతతను ప్రతిబింబిస్తుంది. దేశ ప్రజలే తన కుటుంబంగా భావించి, దేశహితమే తన ధ్యేయంగా కష్టపడుతున్న ఆయనకు దీర్ఘాయుష్షు కలగాలి. దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని మనసారా కోరుకుంటున్నాము” అని తెలిపారు.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య మాట్లాడుతూ, “భారత ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని షాద్నగర్ మున్సిపాలిటీలో నిర్వహించిన రక్తదాన శిబిరం ఎంతో మహత్తరమైనది. మోదీ గారి సేవాస్ఫూర్తి, దేశం పట్ల ఉన్న అంకితభావమే యువతను రక్తదానంలాంటి మానవతా కార్యక్రమాల వైపు నడిపిస్తోంది. ఒక చుక్క రక్తం ప్రాణానికి దాతవుతుంది. ఇలాంటి కార్యక్రమాల్లో భాగం కావడం నిజమైన గర్వకారణం” అని అన్నారు.

రాష్ట్ర నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, “మోదీ 75 ఏళ్ల జీవనప్రయాణం దేశానికి ఆదర్శం. సాధారణ కుటుంబం నుంచి దేశ ప్రధానిగా ఎదిగి ప్రజాసేవలో అహర్నిశలు కృషి చేస్తున్న ఆయన త్యాగస్ఫూర్తి మనందరికీ మార్గదర్శకం. ఇలాంటి రక్తదాన శిబిరాలు సమాజానికి ప్రాణాధారం, మోదీ పుట్టినరోజు సందర్భంగా వాటిని నిర్వహించడం గొప్ప విషయం” అని అభిప్రాయపడ్డారు.



రాష్ట్ర నాయకులు చెంది మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, “మోదీ జన్మదినం సందర్భంలో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరం ఆయనకు అర్పించిన నిజమైన బహుమానం. మోదీ గారు దేశాన్ని ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నారు. ఇలాంటి సందర్భాల్లో ప్రజా సేవా కార్యక్రమాలు చేయడం ఆయన ఆలోచనల స్ఫూర్తి” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షేరి విష్ణువర్ధన్ రెడ్డి, ఓబీసీ మోర్చా కన్వీనర్ మల్చలం మురళి, ఎస్సీ మోర్చా వెంకటేష్, జంబుల నరసింహ, గట్టోజి విజయ్, రామకృష్ణ యాదవ్, కాసోజు శివ, మంగ విజయ్, నక్కల మల్లేష్, ఆర్కే తదితరులు పాల్గొని రక్తదానం చేశారు.

# రంగారెడ్డిలో స్వచ్ఛతా హి సేవ-2025 ఘన ప్రారంభం

### స్వచ్ఛ పల్లెల దిశగా కలెక్టర్ నారాయణ రెడ్డి పిలుపు

### 15 రోజులపాటు స్వచ్ఛోత్సవ్ కార్యక్రమాలు... సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు

### విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు . కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాలు..



**%ప్రజావినికిడి,(రంగరెడ్డి):**జిల్లాలో నేటి నుంచి స్వచ్ఛతా హి సేవ-2025స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా స్వచ్ఛతా హి సేవ-2025 కార్యక్రమాన్ని సి. నారాయణ రెడ్డి, బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... స్వచ్ఛతతో పల్లెలు మెరవాలని, అన్నీ కార్యక్రమాలు పకడ్బందీగా జరగాలని తెలిపారు. స్వచ్ఛోత్సవ్ ఇతివృత్త%శీ%తో కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు, 15 రోజుల పాటు జిల్లాలోని అన్నీ మండలాలు, అన్నీ గ్రామాలలో జరపాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. ఈ 15 రోజుల్లో అన్నీ గ్రామాలలో నిర్వహించాల్సి ఉంటుందని, అందులో ముఖ్యంగా చెత్త పేరుకుపోయిన ప్రదేశాలను గుర్తించి శుభ్రపరచడం, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మరియు విద్యా సంస్థలు మరియు ఇతర ప్రాంతాలను శుభ్రపరచడం, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం, పారిశుద్ధ్య కార్మికులకు కిట్ లను అందజేసి , సఫాయి మిత్ర సూరక్షా శిబిర్ కార్యక్రమం, శ్రమదాన కార్యక్రమాలు, చెత్త నుంచి కళాకృతులు తయారు చేయడం, ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమాలు మరియు పాఠశాలలు ,గ్రామాలలో స్వచ్ఛతా ర్యాలీలు, స్వచ్ఛతా ప్రతిజ్ఞలు, విద్యార్థులు, మహిళా సంఘాలతో కలిసి అన్ని శాఖలు సమ న్వయంతో చేపట్టాలని ఆదేశించారు.

పాఠశాల విధ్యార్థులకు వ్యాసరచన ,స్వచ్ఛత పై చిత్రలేఖన పోటీలు, ఇట్టి కార్యక్రమాన్ని అన్ని గ్రామ పంచాయతీలలో యువత, స్వయం సహాయక సంఘాలు, గ్రామ పెద్దలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో చేపట్టాలని, మండల స్థాయిలో మండల అభివృద్ధి అధికారులు మరియు మండల పంచాయతీ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో కె.శ్రీనివాస్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), శ్రీలత %ఐబ% డి.ఆర్.డి.ఓ, సిహెచ్. కృష్ణారెడ్డి, సిఇఓ-జడ్.పి, శ్రీ సురేష్ మోహన్-డి.పి.ఓ, యన్.సుభాషిణి అడిషనల్. డి.ఆర్.డి.ఓజిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# త్వరలో అందుబాటులోకి వంద పడకల ఆసుపత్రి

## - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**షాద్ నగర్6 కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ ను షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్, ప్రారంభించారు. అనంతరం హాస్పిటల్ లో ఉన్న డాక్టర్లు, రోగులు, రోగుల బంధువులతో వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. హాస్పిటల్ కి ప్రతిరోజూ వస్తున్న ఒపీలు, రెఫరల్ కేసులు, ప్రతి నెలలో జరుగుతున్న గర్భిణీ ప్రసూతి వివరాలు తదితర వాటిపై హాస్పిటల్ సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం షాద్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశంలో పాల్గొని ఆసుపత్రి అభివృద్ధి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాట్లాడుతూ... కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సదుపాయాల కల్పనకై 5.31 కోట్లు మంజూరికై ప్రతిపాదనలు పంపామని తెలిపారు. త్వరలో 100 పడకల ఆసుపత్రినీ అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, తహశీల్దార్ నాగయ్య, మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ విజయలక్ష్మి, ఆసుపత్రి సూపరింటెండెంట్ విష్ణు వర్ధన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, సీనియర్ నాయకుడు అగ్గనూర్ బస్వం, మండల అధ్యక్షులు కృష్ణా రెడ్డి, ఖదీర్, సర్వర్ పాషా, మహ్మద్ ఇబ్రహీం, శ్రీనివాస్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ పట్టణంలో అంగరంగ వైభవంగా విశ్వకర్మ జయంతి ఊరేగింపు.

### ప్రపంచ తొలి వాస్తుశిల్పి శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుడి జయంతి వేడుకలు..






**ప్రజావినికిడి,(షాద్‌నగర్):**ప్రపంచపు తొలి వాస్తుశిల్పి, దైవ శిల్పి శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుడి జయంతి వేడుకలు షాద్‌నగర్ పట్టణంలో విశిష్టంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్వామివారి ఊరేగింపులో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ మాజీ చైర్మన్ కే. నరేందర్, బిజెపి నేత అందే బాబయ్య, వంశీకృష్ణ పాల్గొని భక్తులకు ఆధ్యాత్మిక సందేశం అందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, విశ్వకర్మ భగవానుడు దేవతల కోసం ఆయుధాలు, వాహనాలు, భవనాలు మరియు ద్వారక నగరం వంటి అద్భుత కట్టడాలను సృష్టించిన దైవిక వాస్తుశిల్పి. ఆయన బ్రహ్మదేవుని కుమారుడు అని విశ్వాసం ఉంది. ఇంజనీర్లు, వాస్తుశిల్పులు, చేతివృత్తులవారు ఆయనను ఆరాధించడం గొప్ప భాగ్యం అని తెలిపారు.

శివమారుతి దేవాలయం నుండి ప్రారంభమైన ఊరేగింపు ఫరక్‌నగర్ విశ్వకర్మ దేవాలయానికి చేరుకొని భక్తిశ్రద్ధల మధ్య సాగింది. అనంతరం దేవాలయ ప్రాంగణంలో యజ్ఞ మహోత్సవం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలోని కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ పై భగ్గుమన్న బీసీ సంఘాలు..



**ప్రజా వినికిడి, (హిమాయత్ నగర్) :**

ఫీజు రియంబర్స్మెంట్ పై బీసీ సంఘాలు భగ్గుమన్నాయి. విద్యార్థుల ఫీజు బకాయిలు పూర్తి స్థాయిలో చెల్లించాలని రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిసి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పగిళ్ల సతీష్ అధ్యక్షతన బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ ఆర్ కృష్ణయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బకాయిలు 8 వేల కోట్లు ఉంటే రాష్ట్ర ప్రభుత్వం కంటి తుడుపుగా 6 వందల కోట్లు విడుదల చేస్తామని చెప్పడం సరికాదన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, కళాశాలల యాజమాన్యాలు సమ్మెను విరమించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. బకాయిల కారణంగా ఎస్సి, ఎస్టీ, బిసి విద్యార్థులు ఉన్నత చదువుకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కూడా పెద్ద మనసు చేసుకొని పూర్తి స్థాయిలో బకాయిలు చెల్లించాలన్నారు. విద్యార్థులు శాంతియుతంగా నిరసనను తెలపాలని ఆర్ కృష్ణయ్య సూచించారు. అలాగే గ్రూప్ 1అభ్యర్థుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పంతానికి పోకుండా వారికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు

# విలీనానికి బీజేపీ చేసిన పోరాటాలు ఏమీలేవు..

## -ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్..



**ప్రజావినివిడి, (హిమాయత్ నగర్) :**

స్వాతంత్ర ఉద్యమంతోపాటు తెలంగాణ భారత్ లో విలీనానికి బీజేపీ చేసిన పోరాటాలు ఏమిలేవని, చరిత్ర హీనులుగా మిగిలిన బీజేపీ నేతలు కేవలం రాజకీయ లబ్ది కోసం చారిత్రిక తెలంగాణ సాయుధ పోరాటాన్ని వాడుకుంటుందని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆరోపించారు. హైదరాబాద్ ఆప్ రాష్ట్ర కార్యాలయం వద్ద తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని డాక్టర్ దిడ్డి సుధాకర్ ఎగురవేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ హిందువులు, ముస్లింలు కలసి నిరంకుశ నిజాం పాలనకు వ్యతరేకంగా పోరాటాలు చేసి భారత్ లో తెలంగాణ విలీనం కావడానికి కారకులయ్యారని, అప్పుడు ఆర్ఎస్ఎస్, బీజేపీ ఎక్కడ ఉన్నాయని ప్రశ్నించారు. చరిత్రను వక్రీకరించి హిందూ, ముస్లింల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తే బీజేపీ నేతలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కార్యకర్తమంలో ఆప్ నేతలు బుర్ర రాము గౌడ్, విజయ్ మల్లంగి, మొహమ్మద్ మజీద్, డా. అన్సారీ, హేమ సుదర్శన్ జిల్లోజు, అబ్దుల్ ముక్తాదిర్, షాబాజ్, అజీజ్ బేగ్, రాకేష్ రెడ్డి, జావీద్ షరీఫ్, సోహైల్, మౌనిక, లియాఖత్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బాగ్ అంబర్ పేటలో 78వ విమోచన దినోత్సవం



**ప్రజావినికిడి,(అంబర్ పేట్):** 78వ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని బాగ్ అంబర్పేట్ డివిజన్ చౌరస్తాలో జాతీయ పతాకావిష్కరణను హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి ఏడెల్లి అజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం 1947 ఆగస్టు 15 రోజున స్వాతంత్రం సిద్ధిస్తే తెలంగాణ రాష్ట్రానికి 1948 సెప్టెంబర్ 17 రోజున భారతదేశ హోం మంత్రి ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేపట్టిన ఆపరేషన్ పోలో ద్వారా తెలంగాణ విమోచనం భారతదేశంలో జరిగిందని గుర్తు చేశారు. రజాకర్ల దాష్టిక పాలనకు చరమగీతం పాడడానికి తెలంగాణలో ఉన్న ప్రజలందరూ పోరాట యోధులుగా మారి నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడారన్నారు. భారతదేశంలో విలీనం కావడానికి ఇష్టపడని నిజాం మెడలు వంచి తెలంగాణను విమోచనం గావించిన ఘనత కేవలం బీజేపీకే దక్కిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కూడా ప్రజలను నయవంచనకు గురి చేశాయని రాబోయే రోజుల్లో బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన వెంటనే సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ చుక్క జగన్, అచ్చిని రమేష్, కెంచే చంద్రశేఖర్, నాయిని బుచ్చిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఇమిడి రఘునందన్, అంజన్ దాస్ గౌడ్, ఏడెల్లి బాలు, ఏడెల్లి రామ్, ఏడెల్లి వెంకటరమణ, ఏడెల్లి బాలాజీ, ఏడెల్లి భార్గవ్, సురేష్ గౌడ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవమును రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ సౌజన్యంతో ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఎల్బీనగర్ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామీ ఆలయం నందు యజ్ఞ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. గత 18 సంవత్సరాల నుండి విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని కమిటీ అధ్యక్షులు నారోజు కొండల్ చారి పేర్కొన్నారు. లోక కళ్యాణార్థం కొరకు, ప్రపంచ శాంతి కొరకు ఈ యజ్ఞ మహోత్సవం చేయడం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 17 విశ్వకర్మ జయంతి రోజున సెలవు దినంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈనెల 28న ఉప్పల్ బాగాయత్ లో జరిగే విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవానికి ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ నాయకులు లాల్ కోట వెంకటాచరి, యజ్ఞ మహోత్సవ కమిటీ అధ్యక్షులు నారోజు కొండల చారి, ప్రధాన కార్యదర్శి వెంకటాచారి, కోశాధికారి లింగాచారి, విశ్వబ్రాహ్మణ నాయకులు కృష్ణమాచారి, ఆందోజు సత్యం చారి, ఆందోజు శ్రీనివాస్ చారి రామాచారి, పర్వతం శ్రీనివాస్ చారి, సాల్వాచారి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి



**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): సెప్టెంబర్ 17,**నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా చరమ గీతం పాడుతూ తెలంగాణకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని అందించిన అమరులను స్మరించుకోవాలని రంగారెడ్డి జిల్లా టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలోని హుడా కాలనీలో గల టిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరై జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి రెడ్డి మాట్లాడుతూ,నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఎంతో మంది త్యాగధనులు తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేశారని ఒక నిరంకుషత్వ రాజరికనికి చరమగీతం పాడడం జరిగిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న నాయకులు ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న దుష్ట పరిపాలన తీరును ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో రైతులు యూరియా దొరకక పడిగాపులు కాస్తూ ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు.కానీ ప్రభుత్వం ఈ విషయంలో పట్టించుకోకపోవడం తో ప్రజలు ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాల పట్ల తీవ్ర నిరాశ నిస్పృహల్లో ఉన్నారని విసిగిపోతున్నారని తగిన గుణపాఠం చెప్పే రోజు దగ్గరలో ఉందని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరల తెరాస ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ అధ్యక్షులు మంచెర్ల మోహన్ రావు,బూర్కుంట సతీష్,శ్రీనివాస్,దీప మల్లేష్,రాజేందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యా జ్యోతి భారతి ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రీస్కూల్ ఏర్పాటుకు సువర్ణవకాశం




**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
గ్రామీణ విద్యా జ్యోతి భారతి ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ న్యూఢిల్లీ సౌజన్యంతో సిఎస్ఆర్ ఫండ్ సహకారంతో తెలుగు రాష్ట్రాల్లో మండల స్థాయిలో 500 ప్రీ స్కూల్స్ ప్రారంభించబోతున్నారు. ఈ సందర్భంగా ఫౌండర్ అండ్ డైరెక్టర్ రాంభట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, మండల స్థాయిలలో మెరుగైన విద్యను పిల్లలకు అందించాలనే ఉద్దేశంతో ప్రీ స్కూల్స్ ఏర్పాటు చేయాలని సంకల్పించుకున్నామని అన్నారు.ఇప్పటికీ దేశవ్యాప్తంగా కేరళ, కాశ్మీర్లో ప్రీస్కూల్స్ ప్రారంభించామని, అదేవిధంగా తెలుగు రాష్ట్రాలలో ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నామని అన్నారు.గ్రామీణ ప్రాంతంలోని చదువుకున్న ఔత్సాయకులైన మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.ఎలాంటి పెట్టుబడులేకుండా తామే ఫండ్ సమకూర్చి స్కూల్స్ ఏర్పాటు కి సహకరిస్తామని అన్నారు.దీనికి అర్హత ఆడవారు మాత్రమే ఉండాలని,చదువు ఇంటర్మీడియట్,60 సంవత్సరాల్లోపు ఉండాలని అన్నారు.4 ఏళ్ల లోపు ఉన్న పిల్లలకు ఈ ప్రీస్కూల్లో విద్యను అందిస్తున్నామని అన్నారు.మరిన్ని వివరాల కొరకు 6301428410 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా సూచించారు.

# తెలంగాణ భవన్ లో సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం వేడుకలు..

**జాతీయ సమైక్యతా దినోత్సవం వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**జాతీయ జెండాను ఎగురవేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**పాల్గొన్న ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**హాజరైన మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సీనియర్ నాయకులు**





**ప్రజావినికిడి,హైదరాబాద్.,**
జాతీయ సమైక్యతా దినోత్సవం సెప్టెంబర్ 17 సందర్భంగా తెలంగాణ భవన్ లో జాతీయ జెండాను ఎగురవేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థలోకి తెలంగాణ బిడ్డలు అడుగుపెట్టిన రోజుని,కొంతమంది దీనిని విమోచనమని,విలీనం అని అన్నా,వేలాది మంది ఆనాటి రాచరిక వ్యవస్థపై పోరాటం చేసి ప్రాణాలు అర్పించారు. ఆనాటి పోరాట యోధులకు, అమరవీరులందరికీ బీఆర్ఎస్ పార్టీ తరపున శిరస్సు వంచి నివాళులు అర్పిస్తున్నాం.తెలంగాణ అంటేనే త్యాగాల గడ్డ, పోరాటాల అడ్డ.ఆనాటి సాయుధ రైతాంగ పోరాటం నుంచి మొదలుకొని 1969 తెలంగాణ ఉద్యమం,ఆ తర్వాత జరిగిన కేసీఆర్ ఆధ్వర్యంలోని ప్రజాస్వామిక తెలంగాణ ఉద్యమం... అన్నింటినీ తెలంగాణ చూసింది.చాకలి ఐలమ్మ, షేక్ బందగి, రావి నారాయణరెడ్డి వంటి అద్భుతమైన అమరవీరులను ఈ తెలంగాణ కన్నది.తెలంగాణలో మరోసారి సంక్షేమ, అభివృద్ధి రాజ్యం రావాలని, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామిక రాజ్యం రావాలని కేసీఆర్ గారి ఆధ్వర్యంలో పోరాటం చేస్తూనే ఉంటాం.గ్రూప్-1 విద్యార్థులు తమకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేసిందని ఆకాంక్షలు వ్యక్తపరచుకోవడానికి రౌండ్ టేబుల్ సమావేశం పెట్టుకుంటే, రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వంతో దాడి చేసింది.ఒకవైపు రైతన్నలు యూరియా లేక ఇబ్బందులు పడుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం ఒలింపిక్స్ గురించి మాట్లాడుతున్నది. ఇలాంటి ప్రజా వ్యతిరేక ప్రభుత్వం పైన భారత రాష్ట్ర సమితి పోరాడుతూనే ఉంటుంది.సోమవారం రోజును సమైక్య దినోత్సవంగా జరుపుకుందాం.ఆనాటి పోరాట యోధుల త్యాగాల సాక్షిగా తెలంగాణ బిడ్డలు మరోసారి పోరాటం చేయవలసిన అవసరం ఉన్నది.ఈ జాతీయ సమైక్యతా దినోత్సవం వేడుకలలోఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్లీగా ఉందాం .... కలిసి ముందుకు సాగుదాం...

### తెలంగాణ సోషల్ వెల్ఫేర్ స్టాఫ్ అసోసియేషన్ కార్యవర్గం తో ఎస్సీ డిడి అడిషనల్ డైరెక్టర్ సి.శ్రీధర్



**మాసాబ్ ట్యాంక్, సెప్టెంబర్ 17 (హైదరాబాద్), ప్రజా వినికిడి:** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖను ముందుకు అందరూ కలిసి అభివృద్ధి పథంలో పయనింప చేద్దామని అడిషనల్ డైరెక్టర్ సి.శ్రీధర్ అన్నారు. ఉద్యోగస్తులు, అధికారులు ఫ్రెండ్లీగా కలిసి ముందుకు సాగుతేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. మనమంతా ఫ్రెండ్లీగా పరస్పరం సహకరించుకొని ముందుకు సాగాలని ఏడి సి.శ్రీధర్ ఆకాంక్షించారు. తెలంగాణ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ కు ఇటీవల జరిగిన ఎన్నికలలో నూతనంగా ఎన్నుకోబడ్డ కార్యవర్గం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అడిషనల్ డైరెక్టర్ సి.శ్రీధర్ మాసాబ్ ట్యాంక్ లోని డిఎస్ఎస్ భవన్ లో తెలంగాణ ఎస్సీడి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఏడి శ్రీధర్ మాట్లాడుతూ అంతా మనవాళ్లేనని, కొత్త వాళ్ళు ఎవరూ లేరని ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ కు కోరారు. డిపార్ట్మెంట్ లో మొదటినుంచి కలిసి మెలిసి పని చేసిన ఉద్యోగస్తులే మని అసోసియేషన్ కు ఎన్నిక కావడం శుభపరిణామం అన్నారు. కార్యక్రమంలో హెచ్ఓడి అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, అలీం, బాలస్వామి రెడ్డి, అరీఫ్, క్రిస్టఫర్, కళ్యాణ్, హబీబ్ లతో కలిసి నూతన కార్యవర్గ అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ సలహాదారు జంపాల సజన్ కుమార్, ఉపాధ్యక్షులు జయపాల్, సూపరింటెండెంట్ లు ప్రధాన కార్యదర్శి యు.అరవింద్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంజీవ, శ్రీహరి తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ మాట్లాడుతూ సూపరింటెండెంట్ లను అడ్మిన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లుగా గుర్తించాలని, కోరారు.సీనియర్ అసిస్టెంట్ జూనియర్ అసిస్టెంట్ ల పెండింగ్ సమస్యలను సెక్రటరీ, కమిషనర్ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు .రాష్ట్రంలో డీఎస్సీడిఓ కేడర్ స్ట్రెంత్ కోసం ప్రభుత్వం దగ్గర ఉన్న ఫైల్ ను ఆమోదం పొందేలాగా కృషి చేయాలని కోరారు. అదేవిధంగా ఖాళీగా ఉన్న 5 సూపరింటెండెంట్ ల పోస్టులను మంజూరు చేయాలని, సూపరింటెండెంట్ పోస్టులను అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లుగా గుర్తించాలని, గెజిటెడ్ ర్యాంక్ కల్పించాలని కోరారు. సీనియర్ అసిస్టెంట్లను ఏఎస్ డబ్ల్యూ ఓ కార్యాలయాల్లో పనిచేసే విధంగా అవకాశం ఇవ్వాలని కోరారు. జూనియర్ అసిస్టెంట్ కం టైపిస్టులను 130/ 2016 జీవో ప్ర జూనియర్ అసిస్టెంట్ లుగా కన్వర్ట్ చేయాలని ఉప్పు సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

# ప్రమాదంలో "సిఎస్కె విల్లాస్" జీవనం

**కాలుష్యపు పొగ.. కాలనీకి సెగ..**

**పొమ్మనలేక పొగ పెడుతున్న బింజు సారియా ఐరన్ ఫ్యాక్టరీ..**

**కాలుష్యపు దుమ్ముతో నానా అవస్థలు పడుతున్న కాలనీవాసులు..**

**శ్వాస కోస వ్యాధుల బారిన పడుతున్న పెద్దలు..**

**పొగ బారిపోతున్న నీరు,చెట్లు,ఇండ్లు**

**అవస్థల పాలవుతున్న జనాలు కంపెనీని తరలించాలంటూ ప్రభుత్వానికి వేడుకోలు..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**పట్టణానికి చివరిలో ప్రశాంతమైన స్థలం..చుట్టుపచ్చనైన చెట్లు..చల్లని అయిన గాలి..అన్నింటిని చూసి హాయిగా ఉందామనుకున్నారు. లక్షలు వెచ్చించి ఇల్లు కొనుక్కున్నారు..తీరా వెళ్ళాక తెలిసింది వాళ్లు వెళ్ళింది ప్రకృతి ఒడిలోకి కాదని.. ఆరోగ్యాలను పాడు చేసే విష కాలుష్యపు నీడలోకని..షాద్ నగర్ పట్టణంలోని సీఎస్కే గ్రీన్ విల్లాస్ వెంచర్ ఫేస్ వన్,ఫేస్ టు,ఫేస్ త్రీ వద్ద పరిస్థితి ఇది. ఈ కాలనీ సమీపంలోనే ఉన్న బొబ్బిలి చెరువుకు అత్యంత సమీపంలో ఉన్న బింజూ సారియా స్పాంజ్ ఐరన్ పరిశ్రమ ఈ కాలనీవాసులకు నిద్రలేకుండా చేస్తుంది. ఈ పరిశ్రమ ద్వారా ఉత్పన్నం అవుతున్న కాలుష్యంతో కాలనీలో తాగే నీటిలోన,ఉతికి ఆరేసే బట్టలలోన, ఇళ్లలో,పచ్చని చెట్ల పైన,చివరికి దేవుడికి పూజించేందుకు పెంచుకున్న పూల మొక్కలకు వాటికి పూసిన పూలకు కూడా కాలుష్యం సెగ తప్పడం లేదు.దీనితో ఇళ్లలో తలుపులు వేసుకోవాల్సిన పరిస్థితిని కాలనీవాసులు ఎదుర్కొంటున్నారు. గతంలో సీఎస్కే గ్రీన్ విల్లాస్ నిర్వాహకులు ఇలాంటి సమస్యలు ఏవి చెప్పకుండా ఇళ్లను అంటగట్టారు. తీరా గృహప్రవేశం చేసిన తర్వాత గాని ఇక్కడ ఉన్న పరిశ్రమ అది అందిస్తున్న కాలుష్యం బాధలు జనాలకు తెలిసి రాలేదు.ఇప్పుడు చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా వీరి పరిస్థితి తయారయింది. ఈ పొగ కారణంగా చిన్నపిల్లలకు పెద్దవాళ్లకు ఊపిరితిత్తుల సమస్యలు,శ్వాస కోస వ్యాధులు వస్తున్నాయి.గాలి ఎటు వీస్తే అటువైపు దూసుకు వచ్చే కాలుష్యం కంటికి నిద్ర లేకుండా నానా అవస్థలు పడుతున్నారు. కాలనీవాసులంతా ముక్తకంఠంతో ఈ పరిశ్రమ పొగ నుంచి మమ్ములను రక్షించండి మహాప్రభు అంటూ వేడుకుంటున్నారు. వెంటనే కంపెనీ మూసివేయాలని డిమాండ్ చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందించి ఈ పరిశ్రమపై చర్యలు తీసుకునేలా చూడాలని వేడుకుంటున్నారు. ఇంటి ఆవరణలో పట్టి ఉంచిన నీళ్లలో కాలుష్యం దుమ్ము పేరుకొని వాటర్ ట్యాంకులలో కాలుష్యం చేరి ప్రజలకు నానా తిప్పలు ఎదురు అవుతున్నాయి.

### రాత్రి పగలు తేడా లేకుండా కాలుష్యం
### - మీనాక్షి, కాలనీవాసి

ఇక్కడ ఫ్యాక్టరీ మూతపడింది అని చెప్పి మాకు ఇల్లు అమ్మారు.తీరా వచ్చిన నెల రోజులకే పరిశ్రమ మొదలైంది. విపరీతమైన పొగను వదులుతూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు.దీనివల్ల కళ్ళు మసకబారుతున్నాయి. కాళ్లు నలుపెక్కిపోతున్నాయి అనవసరంగా ఇక్కడ చిక్కుకుపోయామన్న భావన కలుగుతుంది. పాలకులు, అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలి. విపరీతమైన కాలుష్యంతో తమ ఆరోగ్యం దెబ్బతింటున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

### పదేళ్లుగా ఇదే పరిస్థితి..
### -రంజిత్, కాలనీవాసి

పదేళ్లుగా ఈ కాలనీలో ఉంటున్నాం.. రోజు ఇదే పరిస్థితి.దీనివల్ల గొంతులో ఇన్ఫెక్షన్ వచ్చి ఆసుపత్రి పాలు కావలసిన పరిస్థితి ఏర్పడింది. ఇంటి మీద బట్టలు ఆరేస్తే మొత్తం నలుపెక్కి పోతున్నాయి.ఇక్కడ పచ్చదనం చెట్లు చూసి మోసపోయాం.తీరా ఇక్కడికి వచ్చాక అసలు పరిస్థితి అర్థం అయింది. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అధికారులు స్పందించి ఫ్యాక్టరీని మూసివేయాలి.ఈ కాలుష్యం నుంచి రక్షించాలి.

### మొక్కలు నాటితే లాభమేమి..
### శివరాం, కాలనీవాసి

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం మొక్కలు నాటుతోంది, కాలుష్యం నుంచి రక్షిస్తాం అంటుంది..కానీ ఇలా పరిశ్రమల పొగ అటు పచ్చని మొక్కలను, ప్రజల ఆరోగ్యాలను పాడు చేస్తుంటే లక్ష్యం ఎలా నెరవేరుతుంది. ఫ్యాక్టరీ నిర్వహణ అత్యంత అధ్వానంగా ఉంది. కాలుష్యం బయటికి రాకుండా కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదు. వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలి. బింజు సారియా పరిశ్రమను వెంటనే ఇక్కడి నుండి ఎత్తివేయాలి.

### పెద్దలు,పిల్లలకు అనారోగ్యం..
### రామ్మూర్తి, కాలనీవాసి

ఇక్కడ కాలుష్యం కారణంగా నీళ్లు పూర్తిగా కలుషితమైపోతున్నాయి.నీటిని తాగిన, వాడిన అనారోగ్యం తప్పదు. ముఖ్యంగా చిన్నపిల్లలు దీనివల్ల తీవ్ర అవస్థలు పడుతున్నారు. దీనిమీద పలుమార్లు కాలనీ కౌన్సిలర్ కు, కాలనీ అధ్యక్షుడికి ఫిర్యాదులు కూడా చేశాం. ఇకనైనా ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలి. రాత్రి పడుకుని పొద్దున లేచి చూస్తే తాము ఉమ్ము వేసినా కూడా నల్లగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.



### కడిగిన కొద్దీ నల్లని మురుగు..
### -వెంకట్ రెడ్డి, కాలనీవాసి

పరిశ్రమ కారణంగా కాలనీ పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది.నేను ఇక్కడికి వచ్చి 9 నెలలు కావొస్తుంది. పరిశ్రమ నుంచి వస్తున్న కాలుష్యపు దుమ్ము ఇబ్బందులకు గురిచేస్తుంది.ఎంత కడిగినా క్షణాల్లో మళ్ళీ నల్లని దుమ్ము నిండిపోతుంది. నీళ్లలో కూడా దుమ్ము తేలుతుంది. ఈ కంపెనీ నుంచి మమ్ములను రక్షించాలి.

### ముక్కులోకి,నోట్లోకి మైల..
### రామ్మూర్తి, కాలనీవాసి

రాత్రిపూట కిటికీలు తెరిచి పడుకుంటే చాలు తెల్లారే సరికల్లా నోట్లోకి,ముక్కుల్లోకి కాలుష్యపు మైల వెళుతుంది. దీనివల్ల తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నాం. పెద్దవాళ్ళం మా పరిస్థితి ఇలా ఉంటే చిన్నవాళ్ల పరిస్థితి ఏమిటి ఆలోచించండి. ఇకనైనా ఈ ఫ్యాక్టరీని మూసివేసి మాకు విముక్తి కల్పించండి.

### పరిశ్రమను మూసేయాల్సిందే..
#### శ్రీనివాసరెడ్డి, కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు

పరిశ్రమ కాలుష్యం వల్ల మేము పడుతున్న ఇబ్బందులు ఎంత అంతా కాదు. కాలనీవాసులను మొత్తంగా ఈ పరిశ్రమ పొగ వేధిస్తుంది. రోగాల బారినప్పటికీ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాం.దీనిపై పలుమార్లు ఫిర్యాదు చేసిన ఎవరూ పట్టించుకోవడం లేదు. ఈ ఫ్యాక్టరీని వెంటనే మూసివేయాలి. కాలుష్యం నుంచి కాలనీకి విముక్తిని కల్పించాలి. అధికారులు ప్రజాప్రతినిధులు వచ్చి ఇక్కడ పరిస్థితి స్వయంగా వీక్షిస్తే అర్థమవుతుందని ఆవేదన చెందారు. రోజు వస్తున్న ఈ పొగ వల్ల నల్లని దుమ్ము తన ఇళ్లలో పేరుకుపోతుందని కాలుష్యం బారిన సీఎస్కే గ్రీన్ విల్లాస్ ను కాపాడాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు.త్వరలోనే బింజు సారియా పరిశ్రమపై పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# తెలంగాణకు కాళేశ్వరం కల్పతరువు

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..

## తెలంగాణ భవన్ లో రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై డాక్యుమెంటరీ

## పాల్గొన్న ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..

## హాజరైన మాజీమంత్రులు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,బీఆర్ఎస్ నాయకులు..





**ప్రజావినికిడి,(హైదరాబాద్):** తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై రూపొందించిన డాక్యుమెంటరీ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణకు కాళేశ్వరం ప్రాజెక్ట్ కరువు వచ్చిన కాపాడే కల్పతరువు,కామధేను అని,వరి సాగులో దేశంలో తెలంగాణను ప్రథమ స్థానంలో నిలిపిన ప్రాజెక్టు కాళేశ్వరం అని, కేసీఆర్ అంటే కాలువలు,చెరువులు రిజర్వాయర్లు అని భవిష్యత్తులో



తెలంగాణ లో ప్రతిఒక్కరు గుర్తుపెట్టుకుంటారని.కాళేశ్వరం ప్రాజెక్టు యొక్క గొప్పతనం కాంగ్రెస్ వాళ్లకు తెలియదని,భవిష్యత్తులో సాధారణ వర్షపాతం లేన్నప్పుడు,వరదలు రానప్పుడు కరువు వస్తే కరువులో కూడా నీళ్లు లభ్యమయ్యే ఒకే ఒక ప్రాంతమే మేడిగడ్డని ఇదే తెలంగాణకు కల్పతరువు అని కేటీఆర్ అన్నారు.ఈకార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలలో జాతీయ జెండాను

# ఆవిష్కరించిన కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి..

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా,నిజాం పాలన నుండి విముక్తి పొందిన తెలంగాణ ప్రజల వీరత్వాన్ని, త్యాగాలను స్మరించుకుందాం.మన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కాపాడుకుంటూ, తెలంగాణా ప్రజలకు ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకుందాం
17%ష్ట్ర% సెప్టెంబర్ తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బుధవారం రోజు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎస్ కె డి నగర్ చౌరస్తాలో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలలో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు పాల్గొనడం జరిగింది.
ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చరిత్రలో జరిగిన ఒక సంఘటనను గురించి మనం తిరిగి ఆలోచించవలసిన అవసరం ఉంది. కానీ, ఈ చరిత్ర, పుస్తకాల్లో ఎక్కడా ప్రస్తావించబడలేదు. 15 ఆగస్టు 1947న బ్రిటిష పాలకుల నుండి భారతదేశం



స్వాతంత్ర్యాన్ని పొందిన సమయంలో దేశ ప్రజలంతా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి సంతోషంగా సంబరాలు జరుపుకున్నారు,కానీ ఆ అదృష్టం అందరినీ వరించలేదు నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ యొక్క నిరంకుశ పాలనలో ఉన్న హైదరాబాద్ లోని ప్రజలు మాత్రం, స్వాతంత్ర్యం పొందటానికి మరో 13 నెలల సమయం వేచి చూడవలసి వచ్చింది. దీని కోసం,నాటి భారత తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి రాజకీయ నాయకులు, జేఎన్ చౌదరి వంటి వ్యూహాత్మక ప్రతిభ కలిగిన వ్యక్తుల అవసరం ఏర్పడింది. వారి ఆధ్వర్యంలో జరిగిన "ఆపరేషన్ పోలో" ద్వారా పోలీసులు చేసిన పోరాటం ఫలితంగా, హైదరాబాద్ కి నిజాం నుండి విముక్తి లభించింది అని అన్నారు.
ఈ కార్యక్రమంలో వైదేహి నగర్ కాలనీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, విజయపురి కాలనీ ఫేస్ 1 అధ్యక్షులు వెంకట్ రెడ్డి, హరిహర పురం కాలనీ అధ్యక్షులు శంకరయ్య గౌడ్,సేవ పక్ష కన్వీనర్ భూపాల్ రెడ్డి, అధికార ప్రతినిధి శ్రీధర్ రావు,పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి ప్రేమ్ నాథ్, విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి, చందు,ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేష్ గౌడ్, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాజు, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్,డివిజన్ సెక్రటరీ మహేందర్ రెడ్డి,గౌరీ శంకర్,ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, పార్టీ డివిజన్ కార్యవర్గ సభ్యులు వెంకట్ రెడ్డి, నరసింహారెడ్డి, మురళి, మహిళా నాయకురాలు దేవిక రాణి నాయకులు భూపాల్ రెడ్డి,శంకరన్న, శ్రీనివాసరావు, ఉమాశంకర్, శ్రీధర్,కిరణ్, కృష్ణ గౌడ్ మరియు తదితరులు ఉన్నారు.

## 21 పిత్రు అమావాస్యరోజు సూర్య గ్రహణం

### భారత్‌లో కనిపించదని పండితుల వెల్లడి



యాదగిరిగుట్ట **సెప్టెంబర్ 17 ప్రజా వినికిడి:** ఒక సంవత్సరంలో సూర్యగ్రహణం, చంద్ర గ్రహణం రావడం అనేది సహజం. అయితే ఇప్పటికే రెండు చంద్రగ్రహణాలు ఏర్పడగా, ఒక సూర్యగ్రహణం ఏర్పడింది. అలాగే సెప్టెంబర్ 21న రెడో సూర్యగ్రహణం ఏర్పడనుంది. ఇక గ్రహణం ప్రతి దానిపై ప్రభావం చూపిస్తుంది. అందుకే ఈ సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలంటారు. అయితే ఈ నెల 21న ఏర్పడే సూర్య గ్రహణం 12 రాశుల పై తన ప్రభావం చూపుతుందని అంటున్నారు. జ్యోతిష్యశాస్త్రం ప్రకారం ఈ సంవత్సరం రెండవ, చివరి సూర్యగ్రహణం సెప్టెంబర్ 21 ఆదివారం రోజున ఏర్పడనుంది. అయితే ఈ గ్రహణం భారతదేశంలో కనిపించదు. కాబట్టి దీని ప్రభావం మన దేశంపై ఉండదు. కానీ ఇది 12 రాశులను మాత్రం తప్పకుండా ప్రభావితం చేస్తుందని చెబుతున్నారు పండితులు. ముఖ్యంగా కొన్ని రాశుల వారికి సూర్యగ్రహం అదృష్టాన్ని తీసుకొస్తుందంట.జ్యోతిష్యశాస్త్రం ప్రకారం ఈ సంవత్సరం రెండవ, చివరి సూర్యగ్రహణం సెప్టెంబర్ 21 ఆదివారం రోజున ఏర్పడనుంది. మహాలయ అమావాస్య, పితృ అమావాస్య రోజున రెండో సూర్య గ్రహణం ఏర్పడనుంది. ఇది రాత్రి 11గంటలకు ప్రారంభమైన, తెల్ల వారుజామున 3 : 24 గంటలకు ముగుస్తుంది. ఈ సూర్యగ్రహణం కన్యారాశిలో ఏర్పడగా, ఆ సమయంలో శని తిరోగమనంలో ఉంటాడు. దీని వలన మూడు రాశుల వారికి కోట్లలో సంపద రావడం ఖాయం అంటున్నారు పండితులు. సింహరాశి వారికి సూర్యగ్రహణం వలన అదృష్టం కలిసి వస్తుంది. వీరి సంపద రెట్టింపు అయ్యే ఛాన్స్ ఎక్కువగా ఉంది. ఊహించని స్థాయిలో డబ్బులు సంపాదిస్తారు. ఆర్థికంగా కలిసి రావడంతో వీరి ఆనందానికి అవధులు ఉండవు. ఏ పని చేసినా కలిసి వస్తుంది. ఈ రాశి వారికి ఈ సమయంలో పట్టిందల్లా బంగారమే కానున్నది. కుంభ రాశి వారికి చాలా అద్భుతంగా ఉండబోతుంది. ఆర్థికంగా, ఆరోగ్యపరంగా బాగుంటు-ంది. ఉద్యోగంలో ఉన్న వారికి పేరు ప్రఖ్యాతలు లభిస్తాయి. ఇంటా బయట సానుకూల ప్రభావం ఉంటుంది. ఆకస్మిక ధనలాభం కలుగుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగం వస్తుంది. చాలా ఆనందంగా గడుపుతారు. తుల రాశి వారికి సూర్యగ్రహణం ప్రభావంతో చాలా బాగుటుంది.

### నిరుద్యోగులకు శుభవార్త..

## ఆర్‌టిసిలో 1,743 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్




హైదరాబాద్: **సెప్టెంబర్ 17 ప్రజా వినికిడి:** ఆర్‌టిసిలో 1,743 డ్రైవర్లు, శ్రామిక్ పోస్టుల భర్తీకి తెలంగాణ పోలీసు నియామక మండలి నోటిఫికేషన్ జారీ చేసింది. వీటిలో 1000 డ్రైవర్ పోస్టులు, 743 శ్రామిక్ పోస్టులున్నాయి. ఈ పోస్టుల భర్తీకి అక్టోబర్ 8 నుంచి 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది. డ్రైవర్, శ్రామిక్ పోస్టులకు 18 నుంచి 30 ఏళ్ల వయస్సు కలిగి ఉండాలి. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ఈడబ్లుస్ కేటగిరి వారికి 5 సంవత్సరాలు, ఎక్స్ సర్వీస్‌మెన్ కు 3 ఏళ్లు వయోపరిమితి సడలింపు ఉంటుందని బోర్డు తెలిపింది. స్కిల్ టెస్ట్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆధారంగా ఎంపిక చేస్తారు. డ్రైవర్ పోస్టులకు ఎస్‌ఎస్‌సి లేదా సమాన వైన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి, శ్రామిక్ పోస్టులకు ఐటిఐ ఉత్తీర్ణత అర్హతగా నిర్ణయించారు. ఈ పోస్టుల భర్తీకి సంబంధించిన పూర్తి వివరాలకు పోలీస్ నియామక మండలి అధికారిక వెబ్ సైట్ tgprb.in ని సంప్రదించవచ్చని పోలీసు నియామక మండలి పేర్కొంది.

# బాపూజీ వర్ధంతి జయంతి వేడుకలు



**ప్రజావినికిడి, (అబిడ్స్):**నిజాంపై వ్యతిరేక పోరాట యోధుడు, తెలంగాణ కొరకు సర్వం త్యాగం చేసిన త్యాగమూర్తి,మాజీ మంత్రి వర్యులు, తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సెప్టెంబర్ 21 నుండి సెప్టెంబర్ 27 జయంతి వరకు "సామాజిక తెలంగాణ వారోత్సవాలు" ట్యాంక్ బండ్ బాపూజీ విగ్రహం వద్ద నిర్వహించ తలపెట్టిన కార్యక్రమ వాల్ పోస్టర్ను రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య,తెలంగాణ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ టి చిరంజీవులు కలసి పోస్టర్ ను ఆవిష్కరణ చేయడమైనది.ఈ కార్యక్రమాలను కొండా లక్ష్మణ్ బాపూజీ గ్లోబల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తూ జిల్లాల వారీగా సదస్సులు కూడా నిర్వహిస్తామని ఫెడరేషన్ చైర్మన్ రాపోలు జ్ఞానేశ్వర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘాలు,ప్రజా సంఘాలు,విద్యార్థి సంఘాలు, కళాకారులు అందరూ పాల్గొని సామాజిక తెలంగాణ సాధించే దిశగా జరుగుతున్న కార్యక్రమంలో అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీ ఆర్ కృష్ణయ్య, చిరంజీవులు కోరారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం,ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి పెద్ది జగదీష్,న్యాయవాది శ్రీనివాస్ యాదవ్, జిల్లా నరేందర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేశంపేట మండల కేంద్రంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

### జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, తహశీల్దార్ ఆజాం అలీ ఖాన్ పాల్గొన్న మాజీ జెడ్పీటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి






**ప్రజావినికిడి,(కేశంపేట):**కార్యక్రమం అనంతరం మాజీ జెడ్పీటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రభుత్వంలో నూతన గ్రామ పాలనాధికారుల నియామకం హర్షణీయం,కేశంపేట మండలంలో వివిధ గ్రామాలకు నూతనంగా నియమితులైన గ్రామ పాలనాధికారులను (జిపిఓ) అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.పాల్గొన్న తహసీల్దార్,కేశంపేట్ మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి,తలసాని వెంకటరెడ్డి,అధికారులు,ఎంపీడీవో సిబ్బంది, ఎంఆర్ఓ కార్యాలయ సిబ్బంది,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని జన్మ దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం..

### మైలార్ దేవులపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి..

**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):**
ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలోని దేశం ప్రగతి పథంలో ముందుకు వెళుతుందని భాజపా నాయకులు మైలార్ దేవులపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లో బుధవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవ సందర్భంగా రాజేంద్రనగర్ ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పద్మశాలిపురంలో



రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళాదేవులపల్లి యువ నాయకుడు రమేష్ రెడ్డి రక్తదాన శిబిరంలో పాల్గొని స్వయంగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో భారతదేశం ప్రగతి పథంలో ముందుకెళుతుందన్నారు. నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా యువకులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేయడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు యువత ప్రజలు ఉచ్ఛంగా పాల్గొని రక్తదానం చేయడం జరిగిందన్నారు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని నిర్వాహకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

## గోవు గరుక స్తంభం ప్రతిష్ఠ లో పాల్గొన్న ఉప్పల




**సెప్టెంబర్ 17 (హైదరాబాద్), ప్రజా వినికిడి:**
వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ ప్రసన్న మహంకాళి అమ్మవారి దేవాలయం గో సేవలో భాగంగా గోవు గరుక స్తంభం ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్సీ బుగ్గరపు దయానంద్ గారితో కలిసి పాల్గొన్న టి పి సి సి ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అలాగే రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ గోవు గరిక స్తంభం నీ ఏర్పాటు చేయడం అభినందనీయం అని ఆయన అన్నారు.గో మాత సేవలో అందరూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కొత్తపేట అధ్యక్షులు మాదూరి వాసు గుప్తా , వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వనిత క్లబ్ ప్రెసిడెంట్ గుడిపాటి వేణమ్మ సెక్రటరీ పొట్టి సుదీప్నా ట్రెజరర్ బలుస వాసంతి,హరి ప్రసాద్,హనుమంత్ రావు,గోపి కృష్ణ, వాసు గుప్త తదితరులు పాల్గొన్నారు.

# ఎందరో త్యాగాల ఫలితం తెలంగాణ

## ప్రజాపాలనలో జెండా ఎగురేసిన మంత్రి శ్రీధర్ బాబు





సూర్యాపేట, **సెప్టెంబర్ 17 ప్రజా వినికిడి:** సాయుధ పోరాటంలో ఎందరో తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి పాత్ర ఎనలేదని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. అమరులు చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సాయుధ పోరాటం పాల్గొన్నారని గుర్తు చేశారు. ప్రజలందరికీ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ ఉద్యమాల చరిత్రలో తెలంగాణ సాయుధ పోరాటం గొప్పదని, తెలంగాణ చరిత్రకు శ్రీకారం చుట్టిన శుభదినమని, బానిసత్వ సంకెళ్లను తెంచడానికి అమరులైన వారికి నివాళులర్పిస్తున్నామని, నాటి సాయుధ పోరాట స్ఫూర్తితోనే ఇప్పుడు ప్రజాపాలన సాధించుకున్నామని, కష్టమో, నష్టమో ప్రజలతో పంచుకుంటున్నామన్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా సూర్యాపేటలో మంత్రి జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనదన్నారు.రైతుల కోసం తీసుకొచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని, ఏ రాష్ట్రంలో చేయని విధంగా రైతులకు మేలు చేస్తున్నామని, ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయం రాజీ పడడంలేదని స్పష్టం చేశారు. సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, పారదర్శకంగా పోటీ- పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించామని, సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ధరణి అవకతవకలను భూభారతితో తో ఆధునీకరించామని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తీసుకొచ్చి సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. తమ పాలనలో తావులేదని, స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్ మోడల్‌గా ఉన్నామని తెలియజేశారు.పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయం త్వరలో ముగిసిపోతుందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. దీనిపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని అన్నారు. సూర్యాపేటలో జరిగినప్రజా పాలన వేడుకల్లో ఆయన మాట్లాడారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయం స్పీకర్ పరిధిలో ఉందన్నారు. అఫిడవిట్లలో ఎమ్మెల్యేలు అన్ని విషయాలూ వెల్లడించారని చెప్పారు. టీజీపీఎస్సీ చిత్తశుద్ధితో ముందుకెళ్తోందన్న ఆయన.. గ్రూప్ 1 పరీక్షల్లో ఎలాంటి అక్రమాలు జరగలేదని పునరుద్ఘాటించారు. ఉద్యోగాలు సాధించిన ప్రతిభావంతులపై నిందలు వేయడం అన్యాయమన్నారు.

# ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం..

### -వైద్య, విద్యా రంగాలకు పెద్దపీట

### -మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణకు మెరుగైన సేవలు అందించాలి -మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం సెప్టెంబర్ 17 ప్రజా వినికిడి:**
ఆరోగ్యకరమైన కుటుంబాలు, సాధికారత సమాజాల నిర్మాణం ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్వస్థ నారీ.. సశక్తి పరివార్ కార్యక్రమ అమలుకు పైలెట్ మండలంగా తిరుమలాయపాలెం మండలంలో బుధవారం కార్యక్రమాన్ని మంత్రి, జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ లతో కలిసి తిరుమలాయపాలెం ఏరియా ఆసుపత్రి వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. ఈ రెండు రంగాలకు పుష్కలంగా నిధులు వెచ్చించి, పేదవారిప్రభుత్వం ఆడబిడ్డలకు అన్ని విధాలుగా అండదండలు అందిస్తుందన్నారు. ప్రధానమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ఆడబిడ్డలకు ఎటువంటి ఇబ్బంది, బాధలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. వైద్యాధికారులు, సిబ్బంది దేవుళ్ళతో సమానమని, భగవంతుని రూపమని, రోగులకు అందుబాటులో ఉంటూ, మెరుగైన సేవలు అందించాలన్నారు. పేదవారికి, ధనికులతోపాటు మెరుగైన వైద్య సేవలు అందాలన్నారు. తిరుమలాయపాలెం ఏరియా ఆసుఅత్రి 30 పడకల నుండి 50 పడకల కు అప్ గ్రేడ్ అయిందన్నారు. ఆసుపత్రిలో క్రొత్త స్కానింగ్, ఎక్స్-రే మిషన్లు, డెంటల్ చెయిర్ నెలాఖరుకు ఏర్పాటుచేయనున్నట్లు మంత్రి తెలిపారు.మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణకు చేపట్టిన ఈ కార్యక్రమం 15 రోజుల కార్యక్రమంలా కాకుండా చిత్తశుద్ధి తో చేపట్టాలని మంత్రి అన్నారు. జిల్లా కలెక్టర్





అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, స్వస్థ నారీ - సశక్తి పరివార్ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు చేపడతారని అన్నారు. ఆశాలకి లక్ష్యాలను ఇచ్చి, ప్రతి ఒక్క మహిళ, పిల్లలు పరీక్షలు చేయించుకొనేలా చైతన్యం తేవాలన్నారు. వ్యాధులు రాకుండా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. జీవనశైలి వ్యాధులు పూర్తిగా ముదిరేదాక తెలియదని, సమస్యలు ఉన్నా లేకున్నా పరీక్షల ద్వారా తెలుస్తుందని అన్నారు. స్పెషలిస్ట్ డాక్టర్లతో క్యాంపులు నిర్వహిస్తారని, ఉచిత పరీక్షలు, చికిత్స తో పాటు ఫాలో అప్ చేస్తారని, ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, బుధవారం నుండి ప్రారంభం అయ్యే స్వస్థ నారీ - సశక్తి పరివార్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి పోషణమాసం 2025 కు సంబంధించి రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. మంత్రి, మండలానికి చెందిన 21 మంది కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అంతకుముందు మంత్రి, ఏరియా ఆసుపత్రి తనిఖీ చేశారు. ఫార్మసీ, ఏఎన్సి ఓపి, మెడికల్ ఓపి, క్యాజువాలిటి విభాగాలను సందర్శించి, రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగులతో మంత్రి ఆసుపత్రి లో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి భవనంలో లీకేజుల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలన్నారు. ఆసుపత్రిలో కావాల్సిన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అన్ని సదుపాయాల కల్పన చేయనున్నట్లు, మెరుగైన సేవలతో ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకం కల్గించాలన్నారు.మంత్రి పర్యటన లో 1 కోటి 50 లక్షలతో చేపట్టనున్న తిరుమలాయపాలెం- ముల్కలపల్లి హై లెవల్ బ్రిడ్జి అప్రోచ్ మరమ్మత్తు పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, డిప్యూటీ డిఎం%d%హెచ్ఓ డా. చందు నాయక్, వైద్యాధికారులు డా. కృపా ఉషశ్రీ, డా. శ్రీనివాసరావు, డా. వైదేహి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరాలో ముందుచూపు లేని కేంద్రం

### దేశీయంగా ఉత్పత్తి లేక విదేశాలపై ఆధారపడ్డాం తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల

హైదరాబాద్, **సెప్టెంబర్ 17 ప్రజా వినికిడి:** యూరియా సరఫరా విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సరైన ముందుచూపు లేదని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వం పై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో యూరియా ఉత్పత్తి తక్కువగా ఉందని, దానివల్ల యూరియా కోసం చైనా, జపాన్, జర్మనీ వంటి ఇతర దేశాలపై ఆధారపడాల్సి వస్తోందని ఆయన అన్నారు. దేశంలో కేవలం 30 శాతం మాత్రమే యూరియా ఉత్పత్తి అవుతుందని, మిగిలిన 70 శాతం ఇతర దేశాల నుంచి దిగుమతి అవుతుందని ఆయన వెల్లడించారు. ఈ ఏడాది రామగుండం, నాగార్జున వంటి ఎరువుల కర్మాగారాలు పనిచేయకపోవడంతో ఉత్పత్తి మరింత తగ్గిందని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రష్యా నుంచి రావలసిన యూరియా రాలేదని, యూరప్ నుండి రావాల్సిన యూరియా ఎర్ర సముద్రం ద్వారా రావాలి కానీ, యుద్ధం కారణంగా ఎర్ర సముద్రం వద్ద నౌకలను నిలిపివేశారని కేంద్ర అధికారులు తమకు చెప్పారని ఆయన వివరించారు. దీనివల్ల నౌకలు చుట్టూ తిరిగి రావాల్సి వస్తోందని, అందువల్ల రెండు మూడు



నెలల పాటు- యూరియా రాక ఆలస్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈ ఏడాది -టె-ండర్లు కూడా చాలా ఆలస్యమయ్యాయని, చైనా నుంచి ఒక్క బస్తా యూరియా కూడా రాలేదని అన్నారు.తెలంగాణకు 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉండగా, కేవలం 7 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చిందని మంత్రి తెలిపారు. పెండింగ్‌లో ఉన్న యూరియా మొత్తాన్ని ఈ నెలలోనే ఇవ్వాలని కేంద్ర మంత్రులను కలిసి కోరామని ఆయన చెప్పారు. ఇందుకు స్పందించిన కేంద్ర ప్రభుత్వం వారం రోజుల్లో 40 వేల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. అలాగే, రాబోయే రబీ కాలానికి అవసరమైన యూరియాను కూడా ముందుగానే ఇవ్వాలని కోరామన్నారు. తెలంగాణలోని యూరియా కంపెనీలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరామని, తద్వారా రోజుకు 10 వేల మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు వచ్చే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. యూరియా కొరతను అధిగమించేందుకు నానో యూరియా లిక్విడ్ రూపంలో అందుబాటులోకి వచ్చిందని, ఇది సాధారణ యూరియా కంటే బాగా పనిచేస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భవిష్యత్తులో రైతులు నానో యూరియాను ప్రత్యామ్నాయంగా అలవాటు-చేసుకోవాలని ఆయన సూచించారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా పెద్ద ఎత్తున డ్రోన్‌లను కూడా సరఫరా చేయాలని చూస్తున్నామని, అంతేకాకుండా, సేంద్రీయ ఎరువులను ప్రోత్సహించి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

# నాగోల్ ముఖ్య కూడలిలో నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు..



**ప్రజావినికిడి,(నాగోల్):** బుధవారం రోజు నాగోల్ డివిజన్ పరిధిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా నాగోల్ చౌరస్తా వద్ద కేక్ కటింగ్ అలాగే పండ్ల పంపిణీ చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ డివిజన్ అధ్యక్షులు పంగ శ్రీకాంత్,బిజెపి నాయకులు సిద్ధల ఐలయ్య,మల్లేష్, సంజీవరెడ్డి,పద్మ రెడ్డి, కొండ బత్తుల శ్రీనివాస్, శివశంకర్,చంద్రశేఖర్, శ్రీనివాస్ రావుల శ్రీనివాస్,నరేష్, బీజేవైఎం అధ్యక్షులు వినోద్ యాదవ్, బీజేవైఎం నాయకులు నర్సింగ్,సంతోష్,శివ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోండి..

### ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
ఎల్బీనగర్ నియోజకవర్గంలోని లింగోజిగూడ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన ఘటనపై అక్కడ నిరసన కార్యక్రమం జరుగుతున్న విషయం తెలిసిన వెంటనే ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విగ్రహం ధ్వంసం చేసిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అలాగే దళిత సంఘ సభ్యుల విజ్ఞప్తి మేరకు త్వరితగతిన నూతన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు.

# జైపూరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ తాత్కాలిక అధ్యక్షునిగా పగడి మరి శంకర్..



**ప్రజావినికిడి,(నాగోల్):** జైపూరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్యామల యాదగిరి పదవి కాలం ముగిసిన సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ అడక్ కమిటీ ఏర్పాటు చేసుకుని ఎలక్షన్స్ వచ్చేవరకు తాత్కాలికంగా అధ్యక్షునిగా పగడి మరి శంకర్ నీ అడక్ కమిటీ సభ్యులు మెజారిటీ సభ్యులు ఆమోదించడం జరిగింది జైపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ బుధవారం రోజు నుంచి పగిడిమర్రి శంకర్ కొనసాగుతారని తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో జై పూరి కాలనీ అడక్ కమిటీ సభ్యులు బి. వేణుగోపాల్ కులకర్ణి జి.వెంకట్ రెడ్డి,ఎం వెంకటరమణ, ప్రదీప్, యాదవ్,నరేష్ పాల్గొన్నారు.

# తెలంగాణ పోరాటానికి చరిత్రలో ప్రత్యేకస్థానం

### విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పవన్ కళ్యాణ్

అమరావతి **సెప్టెంబర్ 17 ప్రజా వినికిడి:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.. తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. భారత దేశం 1947 ఆగస్టు 15న స్వాతంత్య్రం పొందినా.. ఆ ఫలాలు పొందటానికి తెలంగాణ ప్రజలకు మరో 13 నెలలు సమయంపట్టిందని గుర్తుచేశారు.. నిజాం నిరంకుశ పాలనపై భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో సాగిన పోలీస్ యాక్షన్ మూలంగా తెలంగాణకు స్వేచ్ఛ దక్కి విమోచన కలిగిందని చెప్పుకొచ్చారు.. ఈ రోజు తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు పవన్ కల్యాణ్... ఇక, నిజాం ఏలుబడిలో రజాకార్లు ఊళ్ల మీదపడి సాగించిన అకృత్యాల వల్ల ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండాపోయింది.. దానికి వ్యతిరేకంగా.. రజాకార్లపై రైతాంగం చేసిన సాయుధ పోరాటానికి చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు పవన్ కల్యాణ్.. రజాకార్లు చెలరేగిన తీరు, వారికి నాయకత్వం వహించిన కాసీమ్ రజ్వీ.. ఢిల్లీ ఎర్రకోటపై అసఫ్ జాహీ పతాకాన్ని ఎగురవేస్తానని విర్రవీగిన విధానం... వల్లభాయ్ పటేల్ ఏ విధంగా కట్టడి చేసింది.. ఈ తరానికి తెలియచేయాల్సిన అవసరం ఉందన్నారు..

# లిటిల్ హార్ట్‌కు మహేశ్ బాబు ఫిదా

## సింజిత్...ఫోన్ ఆఫ్ చేయొద్దంటూ..పోస్ట్



చిన్న సినిమాగా విడుదలై సూపర్ హిట్ విజయాన్ని అందుకుంది లిటిల్ హార్ట్స్ ఇప్పటికే ఈ సినిమాపై ప్రశంసలు కురిపిస్తూ సినీ ప్రముఖులు పోస్ట్‌లు పెట్టారు. తాజాగా టాలీవుడ్ అగ్ర కథానాయకుడు మహేశ్ బాబు ఈ నవ్వుల రైడ్‌కు ఫిదా అయ్యారు. చిత్రబృందాన్ని అభినందిస్తూ.. ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. సంగీత దర్శకుడు సింజిత్‌ను ఉద్దేశిస్తూ ఫన్నీ కామెంట్ చేశారు. లిటిల్ హార్ట్స్.. ఆద్యంతం సరదాగా సాగే వినోదభరితమైన సినిమా. నటీనటు-లందరూ కొత్తవారే అయినా చాలా బాగా నటించారు. అద్భుతమైన నవ్వుల రైడ్ ఈ చిత్రం. సింజిత్ నువ్వు ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఎక్కడికీ వెళ్లొద్దు బ్రదర్.. ఎందుకంటే నువ్వు కొన్నిరోజుల్లో చాలా బిజీగా మారిపోతావ్ అని అన్నారు. దీంతో పాటు చిత్రబృందానికి ఆయన అభినందనలు తెలిపారు. ప్రస్తుతం మహేశ్ పోస్ట్ వైరల్ అవుతోంది. మహేశ్ ప్రత్యేకించి సంగీత దర్శకుడిని అలా అనడానికి కారణముంది. ఇటీవల సింజిత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తాను మహేశ్‌కు వీరాభిమానినని చెప్పారు. మహేశ్ 'లిటిల్ హార్ట్స్' గురించి పోస్ట్ పెడితే తన ఆనందానికి హద్దులు ఉండవన్నారు. ఆ ఆనందంలో ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుని వారం రోజులు ఎటైనా వెళ్లిపోతానన్నారు. అందుకే మహేశ్ తన పోస్ట్‌లో ప్రత్యేకంగా సింజిత్‌ను ఉద్దేశించి మాట్లాడినట్లు- తెలుస్తోంది.

# మోడీ జీవితంపై బయోపిక్

## నటుడు ఉన్ని ముకుందన్ పోస్ట్




మలయాళం సినీ నటుడు ఉన్ని ముకుందన్.. ప్రధాని మోదీ పాత్రను పోషించనున్నారు. మోదీపై తీస్తున్న బయోపిక్‌లో అతను మోడీ రోల్ ప్లే చేయనున్నారు. అన్ని భారతీయ భాషల్లో ఈ చిత్రాన్ని రిలీజ్ చేయనున్నారు. ఈ ఫిల్మ్‌కు మా వందే అని టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ పేజీల్లో పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ప్రఖ్యాత ఫిల్మ్‌మేకర్ క్రాంతి కుమార్ సీహెచ్ ఈ సినిమాను డైరెక్ట్ చేయనున్నారు.ప్రధాని మోదీ పాత్రలో నటించనున్నానని, ఈ విషయాన్ని పంచుకునేందుకు సంతోషిస్తున్నానని, మా వందే -టైటిల్‌తో ఆ ఫిల్మ్ రిలీజ్ కానున్నదని నటుడు ఉన్ని ముకుందన్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. బుధవారం ప్రధాని మోదీ 75వ జన్మదినోత్సవం సంద్భంగా ఈ ప్రాజెక్టును ప్రకటించారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదని ఆ ఫిల్మ్‌కు ట్యాగ్‌లైన్ ఇచ్చారు. అహ్మాద్‌బాద్‌లోనే పెరిగానని, తన చిన్నతనంలో మోదీని సీఎంగా చూశానని, ఆ తర్వాత 2023 ఏప్రిల్‌లో ఆయన్ను వ్యక్తిగతంగా కలుసుకున్నానని, ఆ సమయంలో మోదీపై తనకు ప్రత్యేక అభిమానం కలిగినట్లు- ముకుందన్ తెలిపారు. ఓ నటుడిగా ప్రధాని మోదీ పాత్రను పోషించడం పట్ల సంతోషంగా ఫీలవుతున్నానని, ఇది చాలా ఇన్‌స్పైరింగ్‌గా ఉందన్నారు. ప్రధాని మోదీ రాజకీయ జీవితం అసాధారణంగా సాగిందని, అయితే తాము తీయబోయే సినిమాలో మోదీని మరో కోణంలో చూపిస్తామని, తన మాతృమూర్తితో ఉన్న అనుబంధాన్ని ఆ ఫిల్మ్‌లో ఎక్కువగా ఫోకస్ చేయనున్నట్లు- నటుడు ఉన్ని ముకుందన్ తెలిపారు. ఎవరి ముందు తలవంచవద్దు అని గుజరాతీలో మోదీ చెప్పేవారని ఆయన గుర్తు చేశారు. ప్రధాన భాషల్లో మా వందే సినిమాను తీస్తామని, ఆ తర్వాత దాన్ని ప్రపంచవ్యాప్తంగా రిలీజ్‌చేయనున్నట్లు- ఆయన చెప్పారు. మోదీ బర్త్‌డే సందర్భంగా ఆయనకు విషెస్ తెలిపారు.

# బాలీవుడ్ కు వెళ్లడానికి కారణమదే!



కీర్తి సురేష్.. సౌత్ స్టార్ హీరోయిన్ గా వరుస పెట్టి సినిమాలు చేసిన అమ్మడు ఓ వైపు హీరోయిన్ గా కమర్షియల్ మూవీస్ చేస్తూనే మరోవైపు ఫీమేల్ సెంట్రిక్ సినిమాలతో కూడా ఆడియన్స్ ను మెప్పిస్తూ వస్తున్నారు. కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడే తన చిన్నప్పటి ఫ్రెండ్ ఆంటోనీని పెళ్లి చేసుకున్నారు కీర్తి. పెళ్లి తర్వాత కూడా సినిమాల్లో కంటిన్యూ చేయనున్నట్టు కీర్తి ఇప్పటికే చెప్పారు.

అయితే కీర్తి చెప్పడమైతే చెప్పారు కానీ పెళ్లి తర్వాత అమ్మడు కొత్త సినిమా సైన్ చేయడానికి చాలానే టైమ్ తీసుకున్నారు. కీర్తి ఆల్రెడీ పెళ్లికి ముందు కమిట్ అయిన సినిమాలు రిలీజ్ అవుతున్నాయి తప్పించి ఇంతకుముందులా వరుస పెట్టి సినిమాలనైతే లైన్ లో పెట్టడం లేదు. రీసెంట్ గా మిస్కిన్ తో కలిసి చేయబోయే సినిమాను తప్పించి మరో సినిమాను అనౌన్స్ చేయలేదు కీర్తి.

దీంతో కీర్తి కెరీర్ లో స్పీడు తగ్గించారా లేక పెళ్లి తర్వాత అమ్మడికి అవకాశాలు రావడం లేదా అనుమానాలు అందరిలోనూ ఎక్కువయ్యాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన సినిమాల గురించి, నెక్ట్స్ చేయబోయే మూవీస్ గురించి మాట్లాడారు కీర్తి సురేష్. ఇండస్ట్రీలో తాను ఇంకా చాలా జర్నీ చేయాల్సి ఉందని, అందుకే తొందరపడి సినిమాలు చేయడం లేదని తెలిపారు.

ఓ వైపు గ్లామర్ రోల్స్ చేస్తూనే మరోవైపు నటనా ప్రాధాన్యమున్న సినిమాలు చేసేలా కెరీర్ ను ప్లాన్ చేసుకుంటున్నానని, బాలీవుడ్ లో చేసిన బేబీ జాన్ తన కెరీర్లోనే కొత్త ఛాప్టర్ అని, తనను ఛాలెంజ్ చేసే క్యారెక్టర్లు, కొత్త కథల కోసం మాత్రమే తాను బాలీవుడ్ కు వెళ్లానని, అక్కడ వర్క్, కల్చర్ చాలా కొత్తగా ఉన్నాయని, అవన్నీ తెలుసుకుంటూ కెరీర్లో కొత్త విషయాలను నేర్చుకుంటున్నానని, ఈ జర్నీని చాలా ఎంజాయ్ చేస్తున్నా అని కీర్తి పేర్కొన్నారు.

# అమరావతిలో ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకున్న మంచు లక్ష్మి



నటి, నిర్మాత మంచు లక్ష్మి తన సేవా కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్‌కు విస్తరించారు. 'టీచ్ ఫర్ చేంజ్' అనే తన స్వచ్ఛంద సంస్థ ద్వారా తాజాగా అమరావతి పరిధిలోని పది ప్రభుత్వ పాఠశాలలను ఆమె దత్తత తీసుకున్నారు. ఇటీవల తెలంగాణలోని జగిత్యాల జిల్లాలో పది పాఠశాలలను దత్తత తీసుకున్నామని గుర్తుచేసిన మంచు లక్ష్మి, ఇప్పుడు అమరావతిలో ఈ కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. తమ సంస్థతో పాటు మరికొందరు దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. దత్తత తీసుకున్న పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. "పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవడమే మా లక్ష్యం. పాఠశాలలకు ఏం కావాలో అవన్నీ మేం సమకూరుస్తాం" అని ఆమె పేర్కొన్నారు.తమ సేవలు కేవలం తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాలేదని, ఇప్పటికే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా అనేక ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశామని మంచు లక్ష్మి తెలిపారు. విద్యారంగంలో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ప్రారంభించిన 'టీచ్ ఫర్ చేంజ్' ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆమె స్పష్టం చేశారు. కాగా, మంచు లక్ష్మి ప్రధాన పాత్రలో నటించిన 'దక్ష' చిత్రం సెప్టెంబర్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# టాలెంట్ ఉంటే అవకాశం అదే వస్తుంది

## ఎవరైనా హీరోలు కావచ్చన్న మంచు మనోజ్

ఇండస్ట్రీలో రాణించాలనే తపన ఉంటే ఎవరైనా హీరోలు కావొచ్చని నటుడు మంచు మనోజ్ అభిప్రాయపడ్డారు. ఇటీవల ఆయన కీలక పాత్రలో నటించిన మిరాయ్ చిత్రం భారీ విజయాన్ని సాధించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నిర్వహించిన సక్సెస్ మీట్‌లో ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సినిమా చూసిన తర్వాత మా అమ్మ నన్ను హత్తుకొని భావోద్వేగానికి గురైంది. నేను పోషించిన మహావీర్ లామా పాత్రపై ఆమెకు ఎంతో గర్వంగా అనిపించింది. అలాగే మా అక్క కూడా నాకు ప్రశంసలు అందించింది. కుటుంబసభ్యులతో కలిసి ఈ సినిమా చూడటం నాకు ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం అని మనోజ్ తెలిపారు. అభిమానుల మద్దతు గురించి మాట్లాడుతూ, నేను విజయం సాధించాలని నా అభిమానులు కోరుతున్నారు. వారి రుణం ఎప్పటికీ తీర్చుకోలేను. ఇప్పుడు నాకు ఇంత పెద్ద కుటుంబం ఉందని గర్వంగా చెప్పగలను అన్నారు. నిర్మాత విశ్వప్రసాద్ గురించి ప్రస్తావిస్తూ, ఇండస్ట్రీలో ఇలాంటి నిర్మాతలు చాలా అరుదు. రాజీపడకుండా సినిమాలు చేస్తున్నారు అని ప్రశంసించారు. మోహన్ బాబు కొడుకు, చిరంజీవి కొడుకు మాత్రమే కాదు, ఎవరైనా హీరో కావచ్చు. మౌళీ, నీ సినిమాలో ఎప్పుడైనా విలన్ పాత్ర ఉంటే నేను చేస్తాను. ఆ తర్వాత మా మిరాయ్ సంచలనం సృష్టిస్తోంది. అలాగే కిష్కింధ పూరి కూడా విజయాన్ని అందుకుంది. ఒకేసారి రెండు సినిమాలు హిట్ అవ్వగలవని నిరూపించాం అన్నారు. అలాగే రానున్న ఓజీ గురించి మాట్లాడుతూ, ఈ నెల తెలుగు సినిమా ఇండస్ట్రీకి మర్చిపోలేనిది. పవన్ కళ్యాణ్ గారి ఓజీ కొత్త రికార్డులు సృష్టిస్తుంది అని మనోజ్ ధైర్యంగా చెప్పుకొచ్చారు.





# ఓజి కంప్లీట్ యాక్షన్ మూవీ కాదు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా టాలీవుడ్ యంగ్ టాలెంట్ సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కిన గ్యాంగ్‌స్టర్ డ్రామా ఓజి. ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్. అనౌన్స్‌మెంట్ నుంచే ఓజి పై అందరికీ మంచి అంచనాలున్నాయి. ఇమ్రాన్ హాష్మీ విలన్ గా నటిస్తున్న ఈ సినిమా సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ ను మొదలుపెట్టింది. ఓజిలో యాక్షన్ ను మించి ఫ్యామిలీ డ్రామా ప్రమోషన్స్ లో భాగంగా మీడియా ముందుకొచ్చిన హీరోయిన్ ప్రియాంక, సినిమా గురించి, పవన్ తో స్క్రీన్ షేర్ చేసుకున్న అనుభవం గురించి పలు ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడించారు. ఇదిలా ఉంటే ఓజి సినిమాను అనౌన్స్ చేసినప్పటి నుంచే ఇదొక స్టైలిష్ గ్యాంగ్‌స్టర్ డ్రామా అని ఎంతో హైప్ ఇచ్చుకుంటూ వస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఓజి సినిమా కేవలం గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా మాత్రమే కాదని, ఇందులో యాక్షన్ ను మించి ఫ్యామిలీ డ్రామా ఉంటుందని చెప్పి అందరికీ షాకిచ్చారు. పవన్ కళ్యాణ్ తో స్క్రీన్ షేర్ చేసుకోవడం నా అదృష్టం ఫ్యామిలీ డ్రామా చుట్టూ యాక్షన్ ఓ పార్ట్ లా ఉంటుంది తప్పించి, ఓజి కంప్లీట్ యాక్షన్ డ్రామా కాదని ప్రియాంక చెప్పారు. సినిమాలో ఓజాస్ లైఫ్ ను మలుపు తిప్పే కణ్మణి పాత్రలో కనిపిస్తానని చెప్పిన ప్రియాంక, ఇప్పటివరకు తాను చేసిన పాత్రల్లో ఈ క్యారెక్టర్ తనకెంతో స్పెషల్ అని, పవన్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకునే ఛాన్స్ రావడం ప్రతీ రోజూ అదృష్టంగానే భావిస్తానని ఆమె చెప్పారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613